# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 22, మే 2024 16 పేజీలు

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో..

# గెలిపించండి

కేసీఆర్ ముక్కు నెలకు రాసినా, మల్లన్న గెలుపు ఆపలేరు

ప్రశ్నించడంలో మల్లన్న గొంతు మూగబోదు

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల





2 లో..

ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఉద్యోగులు, పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ఎస్సార్‌కన్వెన్షన్‌లో, ఖమ్మం రూరల్‌లోని టివిసి రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పట్టభద్రుల సన్నాహక ఆత్మీయ సమ్మేళనంలో వేరువేరుగా జరిగిన కార్యక్రమంలో ఇరువురు మంత్రులు పాల్గొని మాట్లాడారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:



## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

ఇద్దరి పరిస్థితి విషమం

దమ్మపేట మండలంలో ఘటన


దమ్మపేట రూరల్ ,మే 21 ప్రభాతవార్త : మండల పరిదిలోని పట్వారిగూడెం, పార్కలగండి రహదారి సమీపంలో మంగళవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో వరుసగా ముగ్గురు యువకులు దుర్మరణం చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.

3లో...

## కాలంతో నిమిత్తం లేకుండా పొరులకు

# ఆస్తిహక్కులు

50ఏళ్ల తర్వాత సుప్రీం అంతిమ తీర్పు



మధ్యపేజీలో...

## వసూళ్లే లక్ష్యంగా..

# వస్త్ర వ్యాపారం

కష్టమర్లను దోచుకుంటున్న వ్యాపారులు


-ధరల నియంత్రణలో యంత్రాంగం విఫలం

- జిఎస్టీ చెల్లింపు ల్లో అవకతవకలు

- మంత్రి ఇలాకాలో ఇష్టారాజ్యం

- ఖమ్మంలో కోట్లకు పడగెత్తిన కేటుగాళ్లు

ఖమ్మం, ప్రభాతవార్త: చేనేత టెక్స్‌టైల్స్‌శాఖ మంత్రి ఇలాకాలో వస్త్ర వ్యాపారం గాడి తప్పింది. మూడు పువ్వులు ఆరు కాయలుగా వస్త్ర వ్యాపారం ఖమ్మంలో రాజ్యమేలుతుంది. ధరల నియంత్రణ కోల్పోయి ఎవరికి నచ్చిన విధంగా వారు కంప్యూటర్లలో బార్‌కోడ్ బిల్లులను తయారు చేసి ప్రజల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు తెగపడు తున్నారు. ఒక బ్రాంచీగా మొదలై పదుల స్థానంలో బ్రాంచీలు తెలుగు రాష్ట్రాల్లో నెలకొల్పే స్థాయికి ఎదిగారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్దం చేసుకోవచ్చు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయానికి గండికొడుతూ రెండువైపులా దండుకుంటున్నారు. ఇష్టానుసారంగా వస్త్రాలపై బిల్లులు వేసి అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఖమ్మంలో వస్త్ర వ్యాపారం స్థానికంగా ఉన్న కొందరు వ్యాపారుల కనుసన్నల్లో రాజ్యమేలుతుంది.



మధ్యపేజీలో...

# కేసీఆర్ ముక్కు నెలకు రాసినా, మల్లన్న గెలుపు ఆపలేరు

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఇంగిత జ్ఞానం లేని కేసీఆర్ ముక్కు నేలకు రాసినా, తీన్మార్ విజయాన్ని ఆపలేరని, లక్షకు పైగా మెజారిటీ పక్కా అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక సూత్రదారులు ఎవరో ప్రజలకు తెలుసని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండని మంత్రి కోరారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నేలకు రాసినా ఆపలేరని లక్షా పాతికవేల మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టిసివీరెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. తీన్మార్ మల్లన్నపై 100కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ ఆరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు. భార్య బిడ్డలను హింసించారని కేసీఆర్‌కు ఇంగిత జ్ఞానం లేదని, ఆయన తీరును సమ సమాజం హర్షించదని తెలిపారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని, కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు.ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని, పట్టభద్రులంతా తీన్మార్



మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు.

**– బీజేపికి ప్రజల కష్టాలు పట్టవు –**

కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన బీజేపి ఆ తర్వాత ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపి ఆటలు సాగవని, ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఉన్న కొద్ది సీట్లు ఊడతాయని చెప్పారు.

**శీనన్నా... చట్టసభకు తీసుకెళ్లన్నా... తీన్మార్ మల్లన్న**

"అన్నా...పొంగులేటి శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి... చట్టసభకు తీసుకెళ్లన్నా..." అని ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వేదికపై ఆప్యాయంగా కోరారు.గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటిఆర్ తీన్మార్ మల్లన్న పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరించాలని, రోజుల తరబడి జైల్లో పెట్టి, భార్య బిడ్డలకు మనశ్శాంతి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వారి కుతంత్రాలు చెల్లబోవని అన్నారు. బీఆర్ఎస్ పట్టభద్రులను రోడ్డున పడేసిందని, వారి స్వార్థానికే ఈ ఉప ఎన్నిక వచ్చిందని తెలిపారు. సర్కారు బడిలో చదివి సేవ చేస్తున్న బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదివింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యాబోధన చేయిస్తున్నానని తీన్మార్ మల్లన్న అన్నారు.ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచానని కేసులకు బెదరలేదని, ప్రాణం ఉన్నంత వరకు జనం బాటలోనే నడుస్తానని అన్నారు. పట్టభద్రులు, ప్రజా సమస్యలను చట్టసభలో వినిపిస్తానని... ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, సిపిఐ నాయకులు దండి సురేష్, జెడ్పిటిసి బెల్లం శ్రీను, ఎంపిపి బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అద్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రైట్ చాయిస్ అధినేత మెండెంకిరణ్, నాయకులు చావా శివరామకృష్ణ నెల్లూరి భద్రయ్య, మద్ది మల్లారెడ్డి, కొడాలి గోవిందరావు, కొప్పుల అశోక్, వందలాది మంది పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడంలో మల్లన్న గొంతు మూగబోదు

## పట్టభద్రుల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
తీన్మార్ మల్లన్న అధికార పార్టీలో ఉన్నప్పటికి పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే ఆయన గొంతు మూగబోదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సీటి అధ్యక్షులు జావీద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడారు. మల్లన్న పదేళ్ల పోరాటం స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరికి తెలుసని మంత్రి తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో మల్లన్న ఓటమి టెక్నికల్ మార్పు అన్నారు. సాంకేతికంగా ఓడిపోయారు కాబట్టి పదవి ఆయనను వరించబోతోందన్నారు. కౌన్సిల్‌లో మీకోసం పోరాడే మల్లన్నను గెలిపించుకుందామని మంత్రి అన్నారు. బ్యాలెట్ పేపర్ 1వ నెంబర్‌పై



పట్టభద్రుల ఓటువేసి మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పట్టభద్రులను మంత్రి కోరారు. పేదలకు, బడి పిల్లలకు, గురుకుల స్టూడెంట్స్‌కు సన్నబియ్యంతో బోజనం అందించేందుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుని రైతుకు 5వందల బోనస్ ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదించింది. బోనస్ అంటే తెలియని వాళ్లు బోనస్ అనడం ఆలోచనలేని దురద తప్ప ఏమి లేదని మంత్రి తుమ్మల విమర్శించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు అన్నప్రసన పూర్తికాక ముందే ఏడుపు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు.

**– పట్టభద్రుల సమస్యలకు కల్వకుంట్ల కుటుంబమే కారణం –**

పట్టభద్రుల సమస్యలకు కర్త, కర్మ, క్రియ కల్వకుంట్ల కుటుంబమేనని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నరేంద్రమోది 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఏహామీ ఇవ్వకుండా 2వందల మంది పిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయించిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఆశీర్వదించాలని కోరారు. పట్టభద్రుల ఎన్నిక వారికి తమాషా మనకు అది బాధ్యత అన్నారు. పల్లా రాజేశ్వరరెడ్డికి పట్టభద్రుల సమస్యలపై పోరాడటం చేతకాక తప్పుకోవడం వల్లే ఉప ఎన్నిక వచ్చిందన్నారు. చేతకాక తప్పుకున్నవారు నిరుద్యోగుల సమస్యకు కారణమైన వారే సమస్యలను పరిష్కరించే గొంతుకవుతానని ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. కేటిఆర్ మల్లన్నకు ఓటు ఎందుకు వేయాలని అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తనపై 85 కేసులు పెట్టించారని కానీ ఏ ఒక్కటి నిలబడలేదన్నారు. కేసులన్ని తనపై ఆరాచకాలు చేస్తే పెట్టలేదని, ప్రజా సమస్యలపై పోరాడినందుకు పెట్టించినవేనని మల్లన్న గుర్తు చేశారు. 317 జివో తెచ్చి ఉద్యోగుల ఉసురు పోసుకున్నారని తెలిపారు. 46జివో తెచ్చి పేద బిడ్డలకు ఉద్యోగాలు రాకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు.



# మానవత్వం చాటుకున్న యువకుడు

## అత్యవసర పరిస్థితిలో రక్తదానం

**చింతకాని ప్రభాతవార్త**
మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన గోగుల ఆది రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసరంగా 'ఓ' పాజిటీవ్ రక్తం కవాల్సి వచ్చింది. అందుకు గాను పేషెంట్ తాలూక వారు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా మానవత్వంతో స్పందించి హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆ యువకున్ని అభినందించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

## భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్

**ఖమ్మం, మే 21,ప్రభాతవార్త:**
జిల్లాలో ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోళ్లు జరపాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి,రాష్ట్ర గనులు,భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం ప్రత్యేక అధికారి,ఖమ్మం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి అధికారులతో ధాన్య కొనుగోలు,త్రాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, గనులు, భూగర్భశాఖల లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, జిల్లాలో యాసంగి ధాన్యం దిగుబడి అంచనా, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ, ఇంకనూ రావాల్సిన ధాన్య అంచనాలపై ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో జిల్లాలో త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అధికారులను ప్రత్యేక అధికారి అభినందించారు. పాలేరు, వైరా రిజర్వాయర్లలో జులై నాటికి త్రాగునీటి సరఫరాకై కావాల్సిన నీరు అందుబాటులో ఉన్నట్లు, త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు, ప్రత్యేక అధికారికి వివరించారు. జులైనాటికి త్రాగునీటికి అవసరమైతే స్థానిక వనరులను ఉపయోగంలోకి తెచ్చుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై ప్రత్యేక అధికారి సంతృప్తి చెందారు. మంజూరు పనులన్నీ, పాఠశాలల పున:ప్రారంభం లోగా పూర్తి చేయాలని, విద్యార్థులకు తమ పాఠశాలల్లో మార్పు కనిపించాలని ఆయన తెలిపారు. జిల్లాలో గనులు, భూగర్భ శాఖ కార్యకలాపాలు, జిల్లాలో ఖనిజ వనరుల లభ్యత, రెవిన్యూ లక్ష్యం, వసూళ్ల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. అక్రమ ఇసుక రవాణాను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. శాఖ రెవిన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో 120000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉన్నట్లు ఇప్పటికి 20000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 157 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిననూ, 90 కేంద్రాల్లో మాత్రమే ధాన్య కొను గోళ్లు జరిగినట్లు ఆయన అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ పరీక్ష యంత్రాలు, టార్పాలిన్ రైతులకు అన్ని రకాల మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు ఆయన అన్నారు. మిల్లర్లు, వ్యాపారులు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర చెల్లించి రైతుల కల్లాల వద్ద నుండే ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారని దీంతో కొనుగోలు కేంద్రాలకు దాన్యం రాక తగ్గినట్లు ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద జిల్లాలో 753 పాఠశాలల్లో అభివృద్ధి పనులకు మంజూరులు ఇచ్చామన్నారు. 651 పాఠశాలల్లో పనులు ప్రారంభించగా, 102 పాఠశాలల్లో పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. 226 పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ డి.మదుసూదన్‌నాయక్‌తో కలిసి వైరాలో డిసిఎంఎస్‌చే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, సిద్ధిఖీ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత,మిషన్ భగీరథ, ఎస్ఇ సదాశివకుమార్, ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, ఏపిడి నూరొద్దీన్, ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రమాదాలలో ముగ్గురు దుర్మరణం-ఇద్దరి పరిస్థితి విషమం

## వరుస ప్రమాదాలతో దద్దరిల్లుతున్న దమ్మపేట



దమ్మపేట రూరల్ ,మే 21 ప్రభాతవార్త

మండల పరిదిలోని పట్వారిగూడెం, పార్కలగండి రహదారి సమీపంలో మంగళవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో వరుసగా ముగ్గురు యువకులు దుర్మరణం చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గండుగులపల్లికి చెందిన సోయం నాగేంద్రబాబు (23),ఘోరం సాగర్ (21), కుంజా నాగేంద్ర (22) అను యువకులు ఒకే ద్విచక్రవాహనంపై పట్వారిగూడెం గూడెం వెళుతున్న క్రమంలో లారీ డీ కొట్టింది, ప్రమాదం జరిగిన వెంటనే 108 ద్వారా స్థానికులు సత్తుపల్లి వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో కుంజా నాగేంద్రబాబు మరణించినట్లు తెలిపారు. అదే విధంగా సోయం నాగేంద్ర ను సత్తుపల్లి నుండి ఖమ్మం వైద్యశాల కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఘోరం సాగర్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే రోజున పార్కలగండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కటుకూరు నుండి ద్విచక్రవాహనం పై వస్తున్న ఇద్దరు యువకులను లారీ ఢీ కొట్టడంతో పూనెం చరణ్ (23) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పరిచాక రమేష్ అనే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు బంధువుల సమాచారం మేరకు స్థానిక పోలీస్ ఎస్సై సాయికిషోర్ రెడ్డి సంఘటనా ప్రదేశానికి వెళ్ళి విచారణ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# ప్రశ్నిస్తున్నాననే కారణంతో నాపై వందల కేసులను మోపారు

- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నా పోరాటం- కేసీఆర్ చేసిన పాపాలను బయటపెట్టాననే నాపై తప్పుడు కేసులు
- రెండు కోట్ల ఉద్యోగాలంటే కేంద్రం మోసం చేసింది- ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార సభలో తీన్మార్ మల్లన్న...





కొత్తగూడెం, మే 21 - ప్రభాతవార్త:

నేను గత ప్రభుత్వం చేసిన తప్పులను, అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రశ్నిస్తున్నానన్న కారణంతోనే నాపై వందల కేసులు మోపారని కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్‌లో ఎలాంటి అనుభవం లేని వ్యక్తిని నిల్చోబెట్టారని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని నేను ఇంత వరకు ఏ రోజు చూడలేదని అన్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినప్పుడే అతన్ని చూడటం జరిగిందని, అది కూడా వీ6 లైవ్ న్యూస్‌లో చూశానని అన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థికి ఎమ్మెల్సీ టికెట్ రావాలన్నా బీజేపీ అభ్యర్థికి టికెట్ రావాలన్నా వారి కోసం ప్రశ్నించింది కూడా నేనే అని, మేము ప్రశ్నిస్తున్నామని ప్రగల్బాలు పలికే వారి టికెట్ల కేటాయింపులో కూడా ప్రశ్నించే గొంతుకలు అని ఎద్దేవా చేశారు. వీళ్లా మనల్ని పరిపాలించేది, 2014లో కేసీఆర్ చేతులో తెలంగాణను, నరేంద్రమోడీ చేతిలో భారతదేశాన్ని పెట్టినప్పుడు పెట్రోల్ ధర రూ.60 ఉంటే గడిచిన పది సంవత్సరాల అనంతరం వీరి వద్ద నుంచి పరిపాలన మనకు చేరే సమయానికి ప్రస్తుతం పెట్రోల్ ధర రూ.110కు చేరిందన్నారు. అదే విధంగా రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధదర ప్రస్తుతం రూ.1200గా అమాంతం ధరలను పెంచి అభివృద్ధి చేసినట్లు చెప్తున్నారన్నారు. అంతేకాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన కేంద్ర ప్రభుత్వం ఒక కోటి ఉద్యోగాలను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. బిజినెస్ స్టాండెడ్ లెక్కల ప్రకారం 2020 ఐదవ సంవత్సరం వరకు మరో 50 వేల ఉద్యోగాలను రద్దు పరిచే దిశగా మోడీ ప్రభుత్వం ప్రణాళికను కూడా సిదనదం చేస్తున్నట్లు నివేదికలు ఉన్నాయన్నారు. ఎటు వెళ్లాయి ఉద్యోగాలు అన్ని ప్రైవేట్‌పరం చేసుకుంటూ కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ ఉన్నారని, చివరకు అమ్మడానికి మిగిలింది ఈ దేశ ప్రజలే అని అన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులు తమకే ఓటు వేయండి అంటూ ప్రచారం చేస్తూ తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేయకండి అని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల కోసం జైలుకు వెళ్లిన నాపై నిందలు మోపడం కాదు మద్యం కేసులో జైలుకు వెళ్లి కవిత విషయాన్ని గురునత చేశారు. పదేళ్లపాటు రాష్ట్రం రక్తాన్ని పీలుస్తూ రాష్ట్ర సంపదను దోచుకుంటూ ఎక్కడికక్కడ దోచుకుంటూ పరిపాలన చేసిందని మీరు కాదా అని ప్రశ్నించారు. ధరణి పేరుతో, మూడెకరాల భూమి పేరుతో, నిరుద్యోగ భృతి పేరుతో, పోడు పట్టాల పేరుతో, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ కేసీఆర్ చేసిన పాపాలంటూ యద్దేవా చేశారు. నా దృష్టిలో మీరే దేవుళ్లు అంటూ మీ అమల్యూమైన ఓటును నాకు వేసి చట్టసభకు పంపాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి, ఎడవల్లి కృష్ణ, సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది వరదాచారి మృతికి బార్ సంతాపం

ఖమ్మం లీగల్, మే 21, ప్రభాతవార్త:

బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం బార్ ఆసోసియేషన్ హాల్‌లో సంతాపసభను నిర్వహించారు. ఖమ్మం పట్టణం బ్రాహ్మణబజార్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఎంవి వరదాచారి ఆనారోగ్యంతో ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ శ్రీ రక్షా హాస్పిటల్ సోమవారం రాత్రి మరణించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, కార్యదర్శి చింత నిప్పు వెంకట్, కార్యవర్గం న్యాయవాదుల సొసైటీ కార్యవర్గం సంధ్యారాణి, వి.కె.కృష్ణమూర్తి, మలీదు నాగేశ్వరరావు, సోమశేఖరశర్మ, కొత్త వెంకటేశ్వరరావు, ఐలు సభ్యుడు ఏడునూతల శ్రీనివాసరావు, ఐఎల్ అధ్యక్షుడు షేక్ లతిఫ్, ఓరుగంటి శేషగిరిరావు, జివి లక్ష్మినారాయణ, కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు జమ్ముల శరత్‌కుమార్‌రెడ్డి, ఆకుల శేఖర్‌బాబు, బిజెపి లీగల్ సెల్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరగుప్తా, తెల్లాకుల




రమేష్‌బాబు, డిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు ముఖ్వా నాగేశ్వరరావు, కెఎల్ నర్సింహారావు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కన్నుమూత

చంద్రుగొండ, మే 21 - ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ షాబీర్ హుస్సేన్ (65) అనారోగ్యంతో మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. షాబీర్ హుస్సేన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య, ఆరుగురు సంతానం ఉన్నారు. ఆయన మృతి పట్ల అన్ని పార్టీల రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నకు చట్టసభకు పంపుదాం: కూనంనేని



కొత్తగూడెం, మే 21 - ప్రభాతవార్త:

జర్నలిస్టు వృత్తిని ఆయుధంగా చేసుకొని ప్రజా వ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాగొంతు అని, ఈగొంతుకను చట్ట సభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మిత్రపక్షాలు, పట్టభద్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీతో బీజేపీ, రెండు లక్షల ఉద్యోగాల హామీతో టీఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. మరలా ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది కన్నుమూత



కార్పొరేషన్, మే 21, ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ బ్రాహ్మణబజార్‌కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎంవి వరదాచారి ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ మరణవార్త తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి వారిపార్థీవ దేహమునకు పూలమాల సమర్పించి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారితో పాటు న్యాయవాదులు సంతాపం తెలిపారు.




## వర్ధంతి సందర్భంగా సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంబొతుల సుదర్శన్‌రావు 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో సుదర్శన్ కుమారుడు బొంబొతుల రాజీవ్, మనువడు బొంబొతుల హవీష్‌రామ్ ల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, రత్నం రజనీకాంత్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చాట్ల రవి, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, భీమవరపు వెంకట్‌రెడ్డి, కొప్పుల రాజా, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, సతీష్, ప్రవీణ్, అరుణ్, పండు, తదితరులు పాల్గొన్నారు.



## ఉడతా నగేష్ ఔదార్యం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణానికి చెందిన ఉడతా నగేష్ తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. అత్యవసర పరిస్థితిలో గర్భిణీ మహిళలకు, ఇతర వ్యాధిగ్రస్తులకు, రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులకు చికిత్స నిమిత్తం రక్తం ఎక్కించాలని, రక్తదానం చేయండని కోరగా వెంటనే సమయానికి సంబంధం లేకుండా స్పందించి రక్తదానం చేయడం పరిపాటే. అలా ఇప్పటి వరకు 25 సార్లు రక్తదానం చేశారంటే అతిశయోక్తి కలుగకమానదు. తాజాగా మంగళవారం జయభారతి హాస్పిటల్లో దివ్వపల్లి గ్రామానికి చెందిన సున్నం లక్ష్మీ అనే మహిళకు శస్త్ర చికిత్స నిమిత్తం సరిపడినంత రక్తం లేకపోవడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని కుటుంబసభ్యులకు తెలియజేశారు. కుటుంబసభ్యులు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించగా .. వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుడు ఉడతా నగేష్ కుమార్ ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మహిళను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాత నగేష్‌ను ట్రస్ట్ నిర్వాహకుడు కొప్పుల మురళి, సున్నం లక్ష్మి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాకేష్‌రెడ్డిని మండలికి పంపడం ద్వారా నిరుద్యోగుల గళం వినపడుద్ది

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

మే 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కోరారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతు కాదని, ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతుగా మారుతుందని, ప్రశ్నించే గొంతులు మండలిలో ఉండాలని, అందుకు ధీటైన అభ్యర్థి రాకేష్‌రెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు, టీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి వెంకటరమణారెడ్డి, భద్రాచలం మండల నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, దానియేల ప్రదీప్, అయినాల రామకృష్ణ, ప్రభుకుమార్, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుడిపై స్పందించిన హృదయాలు

**-దివ్యాంగుడు రాముకు పలువురు ఆర్థిక సహాయం**

**-అష్టకష్టాలు పడుతున్న కుటుంబానికి చేయూత**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పుట్టినప్పటి నుంచి దివ్యాంగుడిగా బతుకుతూ మంచానికే పరిమితం అయిన నిరుపేద కుటుంబానికి చెందిన ఒక వ్యక్తికి పలువురు దాతలు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించారు. వివరాలలోకి వెళ్ళితే దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ గోవిందాపురం గ్రామానికి చెందిన సోయం సత్యం, సావిత్రి దంపతులకు గత 15 సంవత్సరాల క్రితం రాము అనే దివ్యాంగుడు జన్మించాడు. పుట్టుకతో దివ్యాంగుడితో ఉండడంతో అప్పటి నుంచి జీవత్సవంలా మంచానికే పరిమితం అయ్యాడు. కన్న కుమారుడు దివ్యాంగుడిగా ఉంటూ శరీర అవయవాలు పనిచేయక కళ్లముందే బాధలు పడుతుంటే ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. అయినా కన్న ప్రేగు ప్రేమకు రాముకు అన్ని సేవలు చేస్తూ పెంచారు. ఈ క్రమంలో గత 5 సంవత్సరాల క్రితం తల్లి సావిత్రి అనారోగ్యంతో మృతిచెందగా సంవత్సరన్నర క్రితం తండ్రి సత్యం కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో రాము బాధ్యతలను, బాగోగులను సోదరి సమ్మక్క చూస్తూ వస్తుంది. సరైన ఇళ్ళు లేక కుటుంబాన్ని పోషించడానికి మంచంలోనే జీవత్సవంలా ఉన్న తమ్ముడి మంచిచెడ్డలు చూసుకుంటూ సమ్మక్క అనేక బాధలు అనుభవిస్తుంది.



**-ముందుకు వచ్చిన దాతలు**

ఇదిలా ఉండగా సోమవారం గోవిందాపురం గ్రామం వద్ద కొమురంభీం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయుటకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గోవిందాపురం గ్రామం రాగా ... దివ్యాంగుడు రాము పరిస్థితిపై ఆయన దృష్టికి టోర్నమెంట్ నిర్వాహకులు తీసుకుని వెళ్ళారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా తప్పకుండా కృషి చేస్తానని, ఆ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే డా.వెంకట్రావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగుడి సోదరి సమ్మక్క కష్టాలను చూసి కొంతమంది దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. పీ.సుబ్బరాజు అనే వ్యక్తి రూ.10వేలు, కాపుల నాగరాజు రూ.5వేలు, కొమరం దామోదర్‌రావు రూ.5వేలు, తెల్లం లక్ష్మీనారాయణ రూ.2వేలు, దేవరపల్లి క్రికెట్ టీం రూ.3వేలు, పెద్దబండిరేవు క్రికెట్ రూ.2వేలు, గోవిందాపురంకు చెందిన కొమరంభీం మేనేజ్‌మెంట్ సభ్యులు రూ.4వేలను మంగళవారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. దివ్యాంగుడు సోయం రాము పరిస్థితిని ప్రత్యేక్షంగా చూసి చలించిపోయామని, మంచానికే పరిమితం అయిన ఆయనకు కష్టపడుతున్న సోదరి సమ్మక్క బాధలను చూసి పెద్ద మనస్సుతో దాతలు ముందుకు రావాలని, ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ .. నవభారత నిర్మాణానికి స్వర్గీయ రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. భారతదేశంలో సాంకేతిక అభివృద్ధికి ఆద్యుడైన రాజీవ్‌గాంధీ పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చి భారతదేశం ప్రపంచ పటంలో ముందుకు దూసుకువెళ్ళడానికి రాజీవ్‌గాంధీ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ది దేవా, డింగి సందీప్‌రెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, మద్ది కుమారి. నాగేశ్వరరావు, వినోద్, ప్రవీన్, నాగరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా అంగన్‌వాడీ కేంద్రం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ పరిధిలోని గొమ్మూరు మినీ అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇక్కడ కేటాయించిన మినీ అంగన్‌వాడీకేంద్రంలో చదువుతున్న పిల్లలు పక్కనే పల్లె దవాఖానా ఉండడంతో సరైన సెక్యూరిటీ వసతులు లేకపోవడంతో గత పాలకవర్గం, అధికారుల అనుమతితో గొమ్మూరు కాలనీలోని ఐటీడీఏ స్కూల్ నందు ఖాళీగా ఉన్న భవనంలోకి మార్చారు. అప్పటి నుంచి ఈ మినీ అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఈ అంగన్‌వాడీ కేంద్ర భవనం, పల్లె దవాఖానా వేరువేరుగా ప్రహారీ నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉపయోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

**-రిపేర్ చేయిస్తాం**

**-సీడీపీవో ప్రమీలా**

మినీ అంగన్‌వాడీ కేంద్రాన్ని మరమ్మత్తులు చేయడం కోసం ఐటీసీకు ప్రతిపాదన పంపించడం జరిగిందని సీడీపీవో ప్రమీల ప్రభాతవార్తకు తెలిపారు. త్వరలో మినీ అంగన్‌వాడీ కేంద్రం మరమ్మత్తులు నిర్వహించిన అనంతరం అంగన్‌వాడీని తెరవడం జరుగుతుందని, ప్రస్తుతానికి స్కూల్‌లోనే అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రైతు నేస్తం రైతు కొరకు వరి వ్యవసాయ పంటలపై అవగాహన

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేతలచే రైతు నేస్తం పేరుతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సోదరుల సలహాలు, సూచనలు దృశ్య మాధ్యమం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వానాకాలంలో వరి, వ్యవసాయం పంటలపై నూతన వంగడాలు, సాంకేతిక పద్ధతులపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధకులచే రైతులకు నేరుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు అన్నారు. ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, ఏఈవోలు బేబిడి ప్రసాద్, రవితేజరెడ్డి, నాగవైష్ణవి, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి షురూ..

**బోనకల్, మే 21, ప్రభాతవార్త**

మొన్నటి వరకు గ్రామాల్లో నాయకులు లోక్‌సభ ఎన్నికల హడావిడిలో ఉన్నారు. ఇపుడు పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం జనవరితో సర్పంచుల పదవి కాలం ముగిసి పోయింది. అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోనే గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతుంది. మరో నెలలో అనగా జూన్‌లో ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ తరుణంలో గ్రామాల్లో పలు పార్టీల నాయకుల్లో టెన్షన్ మొదలైంది. జూన్, జులైలోనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని వార్తలు వస్తుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించిందన్న వార్తలతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఇప్పటి వరకు గతంలో ఉన్న గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు ఉంటాయా లేదా అనేది నాయకులు ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో సర్పంచులుగా కావాలనే ఆశతో ఉన్న వివిధ పార్టీల నాయకులు తమ పంచాయతీ వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. న్ని




మొన్నటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో హడావిడిగా ఉన్న నాయకులు ఇకనుంచి పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కాక తప్పడం లేదని గ్రామాల్లో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయం రోజు రోజుకు దగ్గర పడుతుండడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే చర్చలు సాగుతున్నాయి. ఈ తరుణంలో మండలంలోని గ్రామాల్లో ఎక్కువ శాతం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులుగా ఉండగా, ఇపుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొందరు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే వారి చేరికను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే యువతను మచ్చిక చేసుకోవడానికి పన్నాగం మొదలు పెట్టారు. నాయకుల్లో ఇన్ని రోజుల నుంచి లేని ఈ అప్యాయత మాటలు ఇపుడు ఎందుకు వచ్చాయో యువత కూడా ఆలోచనలో పడింది. గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది పంచాయతీ ఎన్నికల సమయం కాబట్టి కపట ప్రేమలు చూపిస్తున్నారనే గుస గుసలు వినిపిస్తున్నాయి. అయితే ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టడంతో నాయకులు గ్రామాల్లో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందనే చర్చ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్‌లో ఉన్న సర్పంచులు, వార్డు సభ్యులోన ఆలోచనలు మొదలయ్యాయి. అయితే టిఆర్ఎస్‌లో కొనసాగుదామా, లేక అధికార కాంగ్రెస్‌లోకి వెళదామా అనే ఆలోచనలో పలువురు సర్పంచులు మల్లగుల్లాలు పడుతున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైతేనేమీ గ్రామాల్లో మాత్రం నాయకుల హడావిడి మొదలైందనే చెప్పవచ్చు.

## వృద్ధురాలికి ఆర్థిక సహాయం



**చర్ల, ప్రభాతవార్త ::**

చర్ల మండలం పాతచర్లకు చెందిన 65 సంవత్సరాలు గల గుద్దే శాంతమ్మ అనే వృద్ధురాలు పక్షవాతం భారిన పడి అనేక ఇబ్బందులు పడుతోంది. పెన్షన్ డబ్బులు తప్ప వేరే ఆదాయం లేని ఆమె దీనిస్థితిని తెలుసుకున్న పద్మశాలి సేవా సంఘం స్పందించి ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా పలువురి దాతల నుంచి సేకరించిన రూ.50వేలను శేశెట్టి సాంబశివరావు, చింతా సత్యనారాయణల చేతల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. ఈ సొమ్ముతో వృద్ధురాలి ఆరోగ్యం కుదుట పడి, ఆర్థికంగా కూడా స్థిరపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సహాయం అందించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతా నాగుబాబు, దొడ్డి సూరిబాబు, బండారు భరణి, పోలూరి శ్రీను, ఇర్సవడ్ల రాము, ఇర్సవడ్ల నవీన్, ధనుకొండ చిన్నారి, శిరిపురపు రాఘవులు, బత్తుల శ్రీనివాసరావు, గుదే సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను అప్పగించిన సీఐ రాజువర్మ

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండలానికి చెందిన ఆరుగురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకుని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా ఆరుగురు వ్యక్తులకు చెందిన మొబైల్‌లను కనుగొని అతనికి తిరిగి అప్పగించడం జరిగిందని సీఐ రాజువర్మ తెలిపారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సీఈఐఆర్ పోర్టర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి తమ మొబైల్ ఫోన్‌ను సులభంగా తిరిగి పొందవచ్చునని ఈ సందర్భంగా సీఐ తెలియజేశారు.

## విలేకరి ఆత్మహత్య

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలో సాయంత్రం ఓ పత్రిక చర్ల మండల విలేకరి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే .. చర్ల మండలంలోని సత్యనారా యణపురం గ్రామానికి చెందిన కాకర్లపూడి సంతోష్‌వర్మ పురుగులమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇది గమనించిన గ్రామస్తులు హుటాహుటిన సత్యనారాయణపురం పీహెచ్‌సీకు తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పీహెచ్‌సీకు చేరుకుని కేసు నమోదు చేసి ఆత్మహత్యకు గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ కమ్యూనిస్టుల కలయికతో మల్లన్న విజయం ఖాయం

**దేవరకొండ, మే 21, ప్రభాతవార్త:**

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సిపిఐ ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కోసం సిపిఐ, కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికకు సిపిఐ రాష్ట్ర సమితిగా సంపూర్ణ మద్దతు ప్రకటించామని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీగా సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించామని అదే తరహాలో పట్టభద్రుల ఎన్నికల్లో సిపిఐ మద్దతు మల్లన్నను గెలుపిస్తామన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ 10ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను మోసం చేసిన విధంగా గతంలో ఏ ప్రభుత్వం మోసం చేయలేదని బాలు నాయక్ అన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమన్నారు. తీన్మార్ మల్లన్నను బ్లాక్ మెయిలర్లు అని కెటిఆర్, హరీష్‌రావులు అనడం హాస్యాస్పదమని 10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని గజదొంగల్లాగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు కవిత రాష్ట్ర సంపదను దోచుకు న్నారని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## క్రికెట్ కిట్ అందజేత



**మధిరరూరల్, మే 21, ప్రభాతవార్త:**

మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సామినేని రామనాథం సహకారంతో రూ.13వేల విలువైన క్రికెట్ కిట్టును మంగళవారం అందజేశారు. ఈ కిట్‌ను సీపీఎస్ పూర్వవిద్యార్థుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మొండితోక సుధాకర్, మువ్వా రామకృష్ణ, ఎర్రా లక్ష్మణ్‌రావు, కాజా శ్రీనివాసరావు, బిక్కి వెంకటేశ్వరరావు, తేళ్ల స్వామితోపాటు యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మధిరరూరల్, ప్రభాతవార్త:**



సీపీఎం, సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శీలం నర్సింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించిందని తెలిపారు. మతోన్మాద బీజేపీ పార్టీని నిలువరించేందుకు ఇండియా బ్లాక్ కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు మద్దాల ప్రభాకర్, తేలప్రోలు రాధాకృష్ణ, పడకంటి మురళీ పాల్గొన్నారు.

## అనుమతి పొందిన కంపెనీ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని విత్తన డీలర్లకు ఎస్‌హెచ్‌వో రాజువర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాజు వర్మ మాట్లాడుతూ .. విత్తన డీలర్లు అందరూ అనుమతి పొందిన కంపెనీ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎటువంటి నకిలీ విత్తనాలు అమ్మవద్దని, రైతుకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని డీలర్లను హెచ్చరించారు. రైతులు అనుమతి పొందిన విత్తన డీలర్లు దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, రశీదు పొంది విత్తనాలు కొనుగోలు చేయాలని, పంట చివరి వరకు విత్తన ప్యాకెట్ ఉంచుకోవాలని, రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి గ్రామాలలో తిరిగి అమ్మే విత్తనాలు, గుడ్డ సంచులతో ఇచ్చే విత్తనాలు కొనుగోలు చేయరాదని తెలిపారు. అటువంటివి మా దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి పీ.శివరాంప్రసాద్ మాట్లాడుతూ .. డీలర్లు బిల్‌బుక్, రిజిష్టర్‌లు మెంటినెన్స్ చేయాలని, ప్రతి రైతుకు బిల్ ఇవ్వాలని, పూర్తి వివరాలతో విత్తనాలు అమ్మిన రైతు వివరాలు ప్రత్యేక రిజిష్టర్‌లో గ్రామం, రైతు వారీగా బ్యాచ్ నెంబర్ వారీగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని, ఎమ్మార్పీ ప్రభుత్వం సూచించిన ధర కంటే అధిక ధరకు అమ్మరాదని, ప్రతి వారం స్టాక్ వివరాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూరి, నర్సిరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

# చెక్‌లిస్ట్ ఆధారంగా పోలింగ్ సామాగ్రిని అందించాలి

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామాగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం అందించాలని, పంపిణి సమయంలో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు సూచించారు. మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని 55 పోలింగ్ కేంద్రాలకు 312మంది ఎన్నికల సిబ్బందిని



కేటాయించామన్నారు. వీరిలో 76పీవోలు, 76ఏపీవోలు, 160ఓపీవోలు ఉన్నారన్నారు. వీరందరికి పంపిణికేంద్రంలోనే ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్, 27న రిసెప్షన్ ఉంటుందన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన తాగునీరు, వసతి, అల్పాహారం, భోజనం, షామియానాలు, వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసులను తరలించడానికి వాహనాలను సిద్ధం చేయాలన్నారు. సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఇబ్బందులు ఎదురైతే తక్షణమే దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

# ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాలను, సేఫ్టీని ఆలోచిస్తుంది

*- ప్రతీ ఒక్కరూ ప్రమాదబీమా కలిగి ఉండాలి- రూ.20 లక్షల చెక్కును అందజేసిన రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ*

రుద్రంపూర్, మే 21 - ప్రభాతవార్త: ఎస్‌బీఐ అనేది ప్రభుత్వ రంగ బ్యాంకు ఎప్పుడు ఖాతాదారుడికి ప్రయోజనం, సేఫ్టీని ఆలోచిస్తుందని, కస్టమర్లకు ఉపయోగపడే విధంగా అనేక రకాలుగా ప్రయోజనాలను అందజేస్తుందని కొత్తగూడెం రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ అన్నారు మంగళవారం రుద్రంపూర్ ఎస్‌బీఐ బ్రాంచిలో రూ.20 లక్షల చెక్కును ప్రమాదంలో మరణించిన ఖాతారుడి నామినికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ... రుద్రంపూర్ ఎస్‌బీఐలో



పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి లింగయ్య ఖాతా కలిగి ఉన్నాడు. 2023డిసెంబర్ 25న జరిగిన రోడునడ ప్రమాదంలో లింగయ్య మరణించాడు. రుద్రంపూర్ ఎస్‌బీఐ బ్యాంకులో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీని లింగయ్య కలిగి ఉన్నాడు. ప్రమాదంలో లింగయ్య మరణించడంతోవారి కుటుంబ సభ్యులకు ఆర్ఎం చేతుల మీదుగా భార్య జయలక్ష్మికి ఈ చెక్కును అందించారు. ప్రతీ ఒక్కరూ బీమా కలిగి ఉండాలని, ఖాతాదారులు మరణిస్తే వారి నామినీలకు బీమా మొత్తాన్ని అందజేసానతమన్నారు. రుద్రంపూర్ బానయంకు మేనేజర్ చుందూరు వెంకటేష్, లోన్ మేనేజర్ గుగులోత్ వెంకన్న, శశి ప్రీతం, హనుమంతు, సీఎస్పీ నిర్వాహకుడు సింగం అరుణ్‌కుమార్, రాజేష్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

*- నకిలీ విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు*

కొత్తగూడెం క్రైం, మే 21 - ప్రభాతవార్త: అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం ద్వారా సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారు. రైతులు నకిలీ విత్తనాల ముఠాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులతో కలిసి సమన్వయం పాటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తన దుకాణాల్లో తనిఖీలు చేపట్టే విధంగా పోలీస్ అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులకు మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా చేసి నకిలీ, కల్తీ




విత్తనాలను సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వనయవహరించడం జరుగుతుందని అన్నారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు వ్యక్తుల ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిని అరికట్టడంలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తనాల దుకాణాల యజమానులకు పలు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. లైసెన్సులు లేకుండా దుకాణాలను నడిపినా, రికార్డులను సరైన పద్ధతిలో మెయింటైన్ చేయకపోయినా నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మే 21 - ప్రభాతవార్త: కొమరారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ వీరరన్న కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో రూ.4 లక్షలు అందజేశారు. పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు సుధాకర్,



కార్యాలయం సూపరింటెండెంట్ సత్యవతి, జూనియర్ అసిస్టెంట్ మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతరత్నకు ఘనమైన నివాళులు

నార్కట్‌పల్లి, మే 21 ప్రభాతవార్త: భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధి 33వ వర్ధంతి సందర్భంగా ˇట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అమ్మవారిని దర్శించుకున్న తోట దేవీప్రసన్న



కొత్తగూడెం అర్బన్, మే 21 - ప్రభాతవార్త: పాల్వంచ కరకవాగులో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం జరిగిన మహోత్సవ వేడుకల్లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భట్టు మురళి, బోడా దివ్య, భట్టు ప్రవీణ్, సిగోబోని శ్రీలక్ష్మి, వరమ్మ పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



రుద్రంపూర్, మే 21 - ప్రభాతవార్త: ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న ఉన్నత విద్యావంతుడైన ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు మూడ్ జయరాం నాయక్ కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి, సమస్యల పట్ల ప్రశ్నిసూనతనే పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేసే వ్యక్తి, తాను ఎమ్మెల్సీగా ఎన్నికైతే తనకు వచ్చే వేతనాన్ని కూడా పదవీ కాలం ఉన్నంత వరకు విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రంథాలయాల, పేద ప్రజల కోసమే వినియోగిస్తానని చెప్పిన వ్యక్తి అని అన్నారు. జీవోనంబర్ 46పై అలుపెరుగని పోరాటం చేసి ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తానన్న గొప్ప వ్యక్తి వ్యూస్ కోసం కాకుండా విజన్ కోసం పనిచేసే వ్యక్తి అటువంటి వ్యక్తిని పట్టభద్రులందరూ వారి మొదటి ప్రాధాన్యత ఓటును 3వ నంబర్‌లో ఉన్న రాకేష్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, నాయకులు పాల్గొన్నారు.

## నిథిమ్‌లో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

కొత్తగూడెం కలెక్టరేట్, మే21 - ప్రభాతవార్త: నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో ఈ సంస్థ కొనసాగుతుందన్నారు. టూరిజం - హాస్పిటాలిటీ విభాగాల్లో ఈ సంస్థకు ఐటీ, ఐఐఎంల స్థాయి గుర్తింపు ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎంబీఏ (టూరిజం అండ్ హాస్పిటాలిటి), బీబీఏ(టూరిజం అండ్ హాస్పిటాలిటి), బీఎస్సీ(హాస్పిటాలిటి అండ్ హోటల్ మేనేజ్‌మెంట్), కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిని కలిగిన జిల్లావాసులు ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాలకు సంస్థ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీహెచ్ఎం.ఏసీ.ఇన్‌ను సందర్శించాలి

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

*చంద్రుగొండ, మే 21 - ప్రభాతవార్త:*



ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఓటర్లు సహకరించాలని చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలోని 14 పంచాయతీల్లో 783 మంది ఓటర్లు ఉన్నారని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఈ సమయంలో ఓటర్లు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికే ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయడం పూర్తి అయిందని అన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి



*జూలూరుపాడు, మే 21 - ప్రభాతవార్త:*

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ఉద్యమకారుడు వేలునపల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, పుల్లయ్య, మాచినేని సత్యం, లకావత్ లచ్చు నాయక్, నున్నా రంగారావు, శ్రీను, కొండెం జోగారావు, మోదుగు రామకృష్ణ,వాంకుడోత్ కిషన్, మర్రి నరసింహారావు, పనితి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మల్లన్నను సన్మానించిన కొత్వాల

*పాల్వంచ టౌన్, మే 21 - ప్రభాతవార్త:*



ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాలువ కప్పి సత్కరించారు. మంగళవారం కొత్తగూడెంలో ఎన్నికల ప్రచార సభకు వచ్చిన మల్లన్న ప్రసంగం అనంతరం కొత్వాల ఆయనను సత్కరించారు.

## పట్టభద్రులు, ముఖ్య నాయకులతో మల్లన్న సమావేశం



*కొత్తగూడెం టౌన్, మే 21 - ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కొత్తగూడెంలో ముఖ్య నాయకులు, పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. మల్లన్న గెలుపులో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, పట్టభద్రుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఎడవల్లి కృష్ణ, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ మిత్రపక్షాల నాయకులు మాట్లాడుతూ... మల్లన్నను అత్యధిక మెజార్టీతో హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మల్లన్న గెలుపుతో ఇతర పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి



*పాల్వంచ టౌన్, మే 21 - ప్రభాతవార్త:*

స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... దేశానికి 6వ ప్రధానమంత్రి అతి చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలుగా చేపట్టారు. రాజీవ్‌గాంధీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ రంగ టెలీకాం కంపెనీలు ఎంటీఎన్ఎల్, బీఎస్ఎన్ఎల్ అభివృద్ధి చేయబడ్డాయి. పిట్రోడా ప్రకారం టెలీ కమ్యూనికేషన్ సేవలను వ్యాపినత చేయాలనే తన ప్రణాకలిను విడిచిపెట్టడానికి బహుళ జాతీయ కంపెనీ ఒత్తిడి నిరోధించడంలో గాంధీ సామర్థనయం భారతదేశ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అంశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చావా వీరయ్య చౌదరి, చింతా నాగరాజు, గద్దల రమేష్, బీఎన్ చారీ, కట్టా సోమయ్య, సాంబయ్య, షఫీ, సారంగపాణి, అంకుష్, సుమన్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 23న దేవాలయంలో చండీహోమం

*పాల్వంచ రూరల్, మే 21 - ప్రభాతవార్త:*



కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో పౌర్ణమి రోజున నిర్వహించే ఛండీహోమం ఈ నెల 23వ తేదీన గురువారం నిర్వహించనున్నారు. ఈ ఛండీహోమం జరిపించకున్న భక్తులకు అమ్మవార ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు కలగ జేస్తారని, ఆర్థిక బాధలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెప్తున్నాయి. ఈ ఛండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కానీ అదే రోజు కానీ రూ.2516 చెల్లించి టికెట్ పొంది మీ గోత్రనాములు నమోదు చేసుకోవలెను. పూర్తి వివరాలకు 9866923261, 6303408458లను సంప్రదించాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న ఎన్నికల ప్రచార సభకు తరలిన శ్రేణులు



*పాల్వంచ, మే 21 - ప్రభాతవార్త:*

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెంలో జరిగిన మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పక్షాల నేతృత్వంలో జరిగిన ఎన్నికల ప్రచార సభకు డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్వంచ నుంచి మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్స్ ఓటర్లు భారీగా తరలివెళ్లారు. మంగళవారం పాల్వంచ పట్టణ, మండలాల్లోని వందలాది మంది కాంగ్రెస్, మిత్రపక్షాల ఐక్యత వర్ధిల్లాలి, ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకఉలు జాలె జానకీరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కన్వీనర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, యర్రంశెట్టి మధు, పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, బాలినేని నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, కాపర్తి వెంకటాచారీ, శ్రీలతరెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్‌పాషా పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ:కొత్వాల



*పాల్వంచ, మే 21 - ప్రభాతవార్త:*

భారతదేశ ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం దేశ సమగ్రత కోసం ప్రాణాలను అర్పించిన గాంధీ కుటుంబం నుంచి ప్రధాని అయి దేశం కంప్యూటర్, ఐటీ రంగాల్లో ప్రపంచ ఖ్యాతిని ఇనుమడింపజేసిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసదేవరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం బద్ది కిషోర్, జమ్ముల సీతారాంరెడ్డి, కనగాల నారాయణ, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్, దొప్పలపూడి సురేష్‌బాబు, మధు, భూక్యా గిరిప్రసాద్, పూసల నరహరి, కాపర్తి వెంకటాచారీ పాల్గొన్నారు.

## కరకవాగు పెద్దమ్మతల్లికి కొత్వాల పూజలు



*పాల్వంచ అర్బన్, మే 21 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగులో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయం విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చండీ హోమం, రుద్రహోమం, శాంతిహోమం, బాలి పూజ లాంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. నిర్వాహకులతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భట్టు మురళీ నాయక్, భట్టు వీర నాయక్, భట్టు లక్ష్మణ్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్‌డీఎం బద్ది కిషోర్, పులి సత్యనారాయణ, మధు, భూక్యా గిరి ప్రసాద్, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్,అంబేద్కర్‌లు పాల్గొన్నారు.

## ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి

*కొత్తగూడెం అర్బన్, మే 21 - ప్రభాతవార్త:*


బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ ప్రచారం చేశారు. కొత్తగూడెంలోని కాలేజీలు, వసతిగృహాలు, హెడ్డాఫీస్‌లోని ఉద్యోగులను వారు మర్యాదద పూర్వకంగా కలుసుకొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రంగాకిరణ్, మనోహర్,



ఆకుల నాగేశ్వరరావు, మాధవ్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# వసూళ్లే లక్ష్యంగా వస్త్ర వ్యాపారం

## కష్టమర్లను దోచుకుంటున్న వ్యాపారులు



**ఖమ్మం, ప్రభాతవార్త:**

**చేనేత టెక్స్‌టైల్స్‌శాఖ మంత్రి ఇలాకాలో వస్త్ర వ్యాపారం గాడి తప్పింది. మూడు పువ్వులు ఆరు కాయలుగా వస్త్ర వ్యాపారం ఖమ్మంలో రాజ్యమేలుతుంది. ధరల నియంత్రణ కోల్పోయి ఎవరికి నచ్చిన విధంగా వారు కంప్యూటర్లలో బార్‌కోడ్ బిల్లులను తయారు చేసి ప్రజల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు తెగపడుతున్నారు. ఒక బ్రాంచీగా మొదలై పదుల స్థానంలో బ్రాంచీలు తెలుగు రాష్ట్రాల్లో నెలకొల్పే స్థాయికి ఎదిగారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయానికి గండికొడుతూ రెండువైపులా దండుకుంటున్నారు. ఇష్టానుసారంగా వస్త్రాలపై బిల్లులు వేసి అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఖమ్మంలో వస్త్ర వ్యాపారం స్థానికంగా ఉన్న కొందరు వ్యాపారుల కనుసన్నల్లో రాజ్యమేలుతుంది. రాజకీయ నాయకులు కొందరు అధికారుల అండదండలతో ఆనకొండ మాదిరిగా ధనార్జనే ధ్యేయంగా మారినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వారు నిర్మించిన భవనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కనీసం భవన నిర్మాణ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా బహుళ అంతస్తులను నిర్మించి వ్యాపార సామ్రాజ్యానికి నాందిగా మారుతున్నారు. కనీసం కష్టమర్లు తీసుకువచ్చిన వాహనాలకు కనీసం పార్కింగ్ చేయడానికి కూడా తగినంత స్థలం లేదు. రోడ్డుపైనే వాహనాలు నిలుపుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి.**

**-ధరల నియంత్రణలో యంత్రాంగం విఫలం**
**- జిఎస్టీ చెల్లింపుల్లో అవకతవకలు**
**- మంత్రి ఇలాకాలో ఇష్టారాజ్యం**
**- ఖమ్మంలో కోట్లకు పడగెత్తిన కేటుగాళ్లు**

జిల్లా కోర్టు సమీపంలోని రిలయన్స్ పక్కన ఓ వ్యాపారి నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. సెట్‌బ్యాక్, ఆ బహుళ అంతస్థ నిర్మాణం అంతా కూడా ఆగమ్యగోచరంగా తయారైందని కొందరు బిల్డర్లే ఆశ్చర్యానికి గురవుతున్నారు. పేపర్‌పై ఉన్న నిబందనలు ఫీల్డ్‌లో లేవని దీనివల్ల భవిష్యత్తులో ఆ భవనం వల్ల అందులో ఉండే కష్టమర్లకు ఇబ్బందులు తలెత్తే లేకపోలేదనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. నగర పాలక సంస్థ అధికారులు పైరవీలకు తలొగ్గి నిబందనలు పక్కన పెట్టి పర్మిషన్లు ఇవ్వడంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఇలా కొన్ని వస్త్ర వ్యాపార భవనాలు నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా భవనాలను నిర్మించిన భవనాలకు అధికారులు తలొగ్గి అనుమతులు ఇవ్వడం గమనార్హం.

**-గుట్టు చప్పుడుగా బార్‌కోడ్ బిల్లులు తయారి**

కొందరు వస్త్ర వ్యాపారులు స్వతహాగా కంప్యూటర్లో బార్ కోడ్ బిల్లులు తయారు చేస్తున్నారు. మూడవ కంటికి తెలియకుండా కొందరు సిబ్బందిని నియమించి కంప్యూటర్ల ద్వారా ఈ బిల్లులను తయారు చేస్తున్నారు. ఉదాహరణకు వస్త్రం తయారైన కంపెనీ వంద రూపాయల బిల్లు వేసి పంపిస్తే .... ఆ బిల్లును తొలగించి వాటి స్థానంలో ఆ వ్యాపారి ఏర్పాటు చేసుకున్న లోగోను ముద్రించి సొంతంగా ధర ఎంపిక చేసుకొని ఇష్టానుసారంగా ఒకటికి పదిరేటు బిల్లును పెంచి బార్‌కోడ్ బిల్లులను తయారు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓ వ్యాపారి మామిళ్లగూడెం రైల్వేట్రాక్ ప్రక్కన ఓ బహుళ అంతస్థును నిర్మించి తన అడ్డగోలు బిల్లుల తయారికి అడ్డాగా ఎంచుకున్నట్లు ప్రచారం సాగుతోంది. తొటి వస్త్ర వ్యాపారులే నివ్వెరపోయే విధంగా ఇష్టానుసారంగా బిల్లులు తయారు చేసి కష్టమర్ల జేబులు లూటీ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ధరల నియంత్రణ లేకపోవడం ఏ వస్త్రానికి ఎంత ధర ఉంటుందో కష్టమర్లకు తెలియకపోవడమే అంది వచ్చిన అవకాశంగా మలుచుకుంటున్నారు. ఎవరికి వారుగా ధరలు పెంచుకొని జేబులు నింపుకుంటున్నారు.

**- జీఎస్టీ బిల్లులు ఎగనామం -**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వెళ్లాల్సిన జిఎస్టీ బిల్లులకు కొందరు వ్యాపారులు ఎగనామం పెడుతున్నారు. వస్త్రాలపై వంద రూపాయలు ఉన్న ధర రూ.500 నుంచి అడ్డగోలుగా దండుకోవడమే కాకుండా రూ.500 బిల్లు సృష్టించిన బార్‌కోడ్ బిల్లుల్లోనూ సైతం 18శాతం జిఎస్టీ అదనంగా జోడించి కష్టమర్ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి బిల్లులు పెంచడమే కాకుండా జిఎస్టీ బిల్లు కూడా కష్టమర్ల నెత్తిన వేస్తున్నారు. రోజుకు ఎంత వ్యాపారం జరిగింది ఎన్ని లక్షల బిజినెస్ జరిగిందో వాటికి 18శాతం ధర ప్రభుత్వానికి జిఎస్టీ రూపంలో టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. కానీ అలా కాకుండా కష్టమర్లకు ఇచ్చే బిల్లులో కొందరు 12శాతం మరికొందరు 18శాతం జిఎస్టీ బిల్లు వేసి బారేడంత బిల్లు చేతిలో పెడుతున్నారు. కష్టమర్ల నుంచి వసూళ్లు చేసిని జిఎస్టీ బిల్లు ప్రభుత్వానికి చెల్లించకుండా అవి కూడా జేబులు నింపేసుకుంటున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడం జిఎస్టీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడం కొందరు వ్యాపారుల నుంచి భారీగా డబ్బులు కమీషన్ల రూపంలో తీసుకుంటున్నారన్నా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అందువల్లనే వస్త్ర వ్యాపారాల అడ్డగోలు బిజినెస్‌పై ఏనాడు కూడా దాడులు చేసిన సందర్భం కనిపించలేదు.

**- మంత్రి ఇలాకాలో ఇష్టారాజ్యం -**

మంత్రి ఇలాకాలో ఇష్టారాజ్యంగా కొందరు వస్త్ర వ్యాపారులు ప్రజల నుంచి భారీగా డబ్బు వసూళ్లు చేస్తున్న పట్టించుకున్న నాథుడే కనిపించడం లేదు. ఆ మంత్రికి ప్రజల్లో మంచి విశ్వాసం కలిగి ఉన్నప్పటికి కొందరు వ్యాపారులు చేస్తున్న ఇటువంటి నీచపు పనులకు ప్రజా ప్రతినిధులే రేపు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితికి దారితీస్తున్నాయి. కొందరు వ్యాపారుల వల్ల ఆ మంత్రి అపవాదు తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. దీనిని గాడిలో పెట్టే వరకు ఆ ఆపవాదు ఆ ప్రజా ప్రతినిధి మోయక తప్పదు. అధికారులు నెలసరి చేయిచాచే ధోరణికి అలవాటు వెళ్లటం వల్లనే ఇష్టానుసారంగా రేట్లు పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు వారే మార్గాన్ని చూపిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అందుకోసమే ఏనాడు కూడా రోజువారి బిల్లులపై నిఘా పెట్టిన దాఖలాలు కనిపించలేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఈ దోపిడికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## రాజీవ్‌గాంధీ వర్ధంతి

**మధిరరూరల్, మే 21, ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, బొమ్మకంటి హరిబాబు, షేక్.జాకీర్ హుస్సేన్, చిలువేరు బుచ్చిరామ్, పాటిబండ్ల సత్యంబాబు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, నిడమానూరి వంశీకృష్ణ, పారుపల్లి విజయ్‌కుమార్, రంగా శ్రీనివాసరావు, సంగయ్య, దేవిశెట్టి రంగా, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, బాహాటం వనజా, షేక్.బాజీ, వెంకటేశ్వర్లు, ఉద్దండయ్య, మాగం ప్రసాద్ పాల్గొన్నారు.

## చెన్నై షాపింగ్‌మాల్‌లో రక్తదాన శిబిరం

**కార్పొరేషన్, మే 21, ప్రభాతవార్త:**



తలసేమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం చెన్నై షాపింగ్‌మాల్, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. మంగళవారం షాపింగ్‌మాల్ వద్ద ఏర్పాటు చేసిన శిభిరంలో షాపులో పనిచేస్తున్న గుమస్తాలు, సిబ్బంది రక్తదానం చేశారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాద్యులు పి.రవిచందర్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు రక్తం దొరకడం కష్టంగా మారిందన్నారు. షాపింగ్‌మాల్‌లో యువత ద్వారా రక్తదానం చేయించాలని యాజమాన్యంను కోరగా శిభిరం ఏర్పాటు చేశారన్నారు. షాపింగ్‌మాల్ బాధ్యులు ఏ సాంబమూర్తి మాట్లాడుతూ షాపింగ్‌మాల్ విధులతో పాటు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నామనగానే తమ సిబ్బంది అంతా సహకరించారన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, షాపింగ్‌మాల్ ఉద్యోగులు కె.నరేష్, ఎం.పూర్ణచందర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

# కాలంతో నిమిత్తం లేకుండా పౌరులకు ఆస్తిహక్కులు

**50ఏళ్ల తర్వాత సుప్రీం అంతిమ తీర్పు**
**రాజ్యాంగ బద్ధంగానే భూసేకరణ జరగాలి**
**హైకోర్టు తీర్పుని కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం**




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఐదు దశాబ్దాల న్యాయపోరాటానంతరం ఓ భూసేకరణ వివాదంలో సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన అంతిమ తీర్పు ఆసక్తికరంగా ఉన్నది. భారత పౌరుల స్థిరాస్తిహక్కులను రాజ్యాంగమే కాపాడుతున్నదని, అందువల్ల "లిమిటేషన్" నియమాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ప్రత్యేక కేసులో వర్తించదని గౌరవ జస్టిస్ జెబి.పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాల ద్విసభ్య ధర్మాసనం తేల్చి చెప్పడం దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకూ శుభపరిణామమనే చెప్పాలి. వివరాల్లోకి వెళితే., "ధరణీధర్‌మిశ్రా వర్సెస్ స్టేట్‌ఆఫ్ బీహార్" పేరిట నమోదైన ఈ కేసు ల్యాండ్ ఏక్విజేషన్‌కి సంబంధించినది. ధరణీధర్‌ఝా, జయేష్‌గౌరవ్, దీక్షి ఓఝా, ఈశ్వర్‌చంద్రరాయ్, రంజన్‌నిఖిల్ ధరణీధర్, అను వారు పాట్నాహైకోర్టు తీర్పుని సవాల్ చేస్తూ సివిల్‌అప్పీల్ నెంబర్: 6351/2024 ద్వారా అప్పీల్‌కి వచ్చారు. విషయం ఏమంటే ఈ అప్పీల్‌లోని వ్యక్తుల పూర్వీకులకు చెందిన భూమిని జాతీయరహదారుల నిర్మాణానికోసమని, బీహార్ ప్రభుత్వం 1876లో భూసేకరణ చేసింది. దీనికిగాను రూ.4లక్షల68వేల99 లను చెల్లించాల్సి ఉండగా, ఆ ప్రక్రియ పూర్తికాలేదు. వారికి పరిహారం అందకుండానే ఆ భూమిని తీసేసుకుని సర్కార్ తన అవసరాలకు వాడేసుకున్నది. దీంతో అనేక ప్రయత్నాల అనంతరం బాధిత కుటుంబం తనకు న్యాయం చేయాలని పాట్నా హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్: 8408/2019 ద్వారా (43ఏళ్ళ తరువాత) దాఖలు చేయగా, ఇది నాల్గుదశాబ్దాలు దాటిందని, లిమిటేషన్ ఏక్ట్ వర్తించి కాలదోషం పట్టినందున పిటిషన్‌ని కొట్టేశారు. దీంతో పిటిషనర్లు అప్పీల్ నెంబర్: 997/2019(లెటర్ పేటెంట్ అప్పీల్) ద్వారా డివిజన్‌బెంచ్‌కి వెళ్ళారు. ఇఱ పక్షాల వాదనల అనంతరం ప్రభుత్వం ముందు సప్లిమెంటరీ అఫిడవిట్ వేసుకోవాలని, సర్కార్ ఇప్పటికే ఏక్వైయిర్డ్‌ల్యాండ్‌ని వాడేసినందున, ప్రభుత్వం ముందరే ఏదేని విజ్ఞప్తులు చేయాలని, డివిజన్‌బెంచ్ సూచించింది. ఈ తీర్పుతో వారు సంతృప్తి చెందక, 2024లో సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. దీనిపై లోతయిన విచారణ జరిగింది. చివరికి సుప్రీంకోర్టు బాధితుల పక్షానే నిలిచింది. 44వ రాజ్యాంగ సవరణ (ఏక్ట్-1978), రాజ్యాంగంలోని 300-ఎ ల ద్వారా భారత దేశ పౌరుల ఆస్తిహక్కులు పరిరక్షించబడుతున్నందునను, భూసేకరణ చట్టంలో పొందుపరచిన "ఫేర్ కాంపెన్‌సేషన్" అనే నిర్వచనం మూలంగానూ, విధిగా వ్యక్తుల వ్యక్తిగత ఆస్తులను అన్నిరకాలుగా కాపాడవలసి ఉన్నదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. కెటి ప్లాంటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ కర్నాటక(2011-9ఎస్‌సిసి1) తో పాటు అనేక గత తీర్పులను (సైటేషన్స్) ని గౌరవ న్యాయస్థానం ఈ తీర్పు సందర్భంగా ఉటంకించింది. కాబట్టి ఐదు దశాబ్దాల కాలంగా నలుగుతున్న ఈ వివాదానికి సంబంధించి అత్యవసరంగా చక్కని పరిష్కారం చూపేదిశగా ఏమాత్రం ఆలస్యం లేకుండా అటు సర్కార్, ఇటు బాధితుల ను సమన్వయపరచి సమస్యను ముగించాలని వారు ఆదేశించారు. ఈ బాధ్యతను తిరిగి పాట్నా హైకోర్టుకే అప్పగించారు. ఏభైఏళ్ళు గడిచింది కాబట్టి ఇక్కడ లిమిటేషన్ ఏక్ట్‌ని పరిగణలోకి తీసుకోకూడదని, బాధితులకు రాజ్యాంగం అందించిన ఆస్తిహక్కుని కాపాడటం ప్రధానమని సుప్రీం చెప్పడం ఇక్కడ విశేషం.

# చివరి మజిలీకి కూడా.. తప్పని కష్టాలు..

## డంపింగ్‌యార్డును తలపిస్తున్న వైకుంఠ ధామం



**కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 21 - ప్రభాతవార్త:**

"తమ ఆప్తులు... బందుమిత్రులు... కుటుంబ సభ్యులు... తమ సొంత వారు ఇలా ఎవరైనా సరే తమను విడిచి వెళ్లిపోతే... ఏదైనా ప్రమాదం జరిగో ... అనారోగ్యం కారణంగానో ప్రాణాలు విడిచి వెళ్తే... వారి మృతదేహాలను అంత్యక్రియలు చేసేందుకు వెళ్లే వారు మరింతగా ఇబ్బందులు పడక తప్పడం లేదని చెప్తున్నారు..." తమ కుటుంబ సభ్యులు ఇక లేరనే బాధ ఒకవైపు ఉంటే అక్కడ కార్యక్రమం పూర్తి అయ్యే సరికి ఎంత కాదనుకున్నా రెండు గంటల వరకు సమయం పడుతుంది... ఆ రెండుగంటలు నరకంలా ఉంటోందని... ఆ దుర్వాసన, అపరిశుభ్రత, చెత్తాచెదారం చూసి ఏం చేయాలో తెలియక... తప్పనిసరి పరిస్థితుల్లో... ఒక తమవారు తిరిగిరారని, చివరిచూపు చూసుకోవాలనే సెంటిమెంట్‌తో అక్కడే ఉండక తప్పడం లేదని చెప్తున్నారు... జిల్లా కేంద్రంలోని వైకుంఠ ధామంలో ఇంత దారుణమైన పరిస్థితి ఉండటం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు...

**- డంపింగ్ యార్డును తలపిస్తున్న వైకుంఠధామం...**

జాతీయ రహదారికి పక్కన... రామవరం గోధుమవాగు బ్రిడ్జి దగ్గర ఉన్న వైకుంఠధామం డంపింగ్ యార్డును తలపిస్తోంది. కేవలం చెత్తాచెదారం పడేస్తే ఏమీ అయ్యేది కాదు కానీ... అక్కడే జంతు కళేబరాలు... చనిపోయిన కుక్కలు, చికెన్, చేపల వ్యర్థాలు ఇలా అన్ని రకాల వ్యర్థాలను పడేస్తున్నారు. ఆస్పత్రుల వ్యర్థాలను కూడా ఇక్కడే పడేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే అధికారులు మర్చిపోయి డంపింగ్ యార్డులోనే వైకుంఠ ధామాన్ని ఏర్పాటు చేశారా అన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అటువైపుగా వెళ్లిన వారు ముక్కు పగిలేలా దుర్వాసన వెదజల్లుతోంది. ప్రతీ ఆదివారం అయితే కొత్తగూడెం సంతలో చేపల విక్రయాలు జోరుగా జరుగుతుంటాయి. వ్యాపారులు అక్కడే చేపలు కట్ చేసి ఇస్తుంటారు.. ఆ వ్యర్థాలన్నింటినీ సాయంత్రం సమయంలో ఎవరు చూడకుండా డబ్బాలల్లో నింపి పక్కనే ఉన్న శ్మశాన వాటికలో పడేస్తుంటారు. అయితే ప్రధాన రహదారి మీద ప్రయాణించే వారు సైతం దుర్వాసన వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారు. తమవారు చనిపోయారనే బాధ ఒకవైపు ఉంటే... తీరా శ్మశాన వాటికకు వచ్చిన తర్వాత ఇదెక్కడి వాసనరా బాబోయ్... అనుకుంటూ చేసేదేమీ లేక ముక్కుమూసుకొని మరి బాధను దిగమించి అంత్యక్రియలు చేయక తప్పడం లేదని పలువురుచెప్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు**
**- చెత్తాచెదారంతో పాటు జంతు వ్యర్థాలు కూడా అక్కడే**
**- నిమిషం కూడా అక్కడ ఉండలేమంటున్న జనం**
**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**- వైకుంఠధామంపై ఎమ్మెల్యే దృష్టి సారించాలి**

**ఎమ్మెల్యే సార్... దృష్టి సారించండి...**

జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వైకుంఠ ధామం డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇది అందరికీ తెలిసిన విషయమే అయినా తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దీనిపై కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించి డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, ఇతర అధికారులు అందరికీ ఈ విషయం తెలిసినా కానీ ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



పారిశుధ్య పనులు చేయిస్తున్నాం అని చెప్తున్న అధికారులు వార్డుల్లో ఏరిన చెత్తను ఇక్కడ పడేస్తే పారిశుధ్యం అంటే ఇదేనా అని ప్రజలు అడుగుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కూడా దీనిపై దృష్టి సారించడం లేదని అంటున్నారు. గత పాలకులు ఏం చేశారో ఏమో కానీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని, డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## జీలుగులు అమ్మకాలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



మణుగూరు పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం జీలుగులు విత్తనాలు రైతులకు అమ్మకాలను ప్రారంభించారు. మణుగూరు ఏవో రామశివరావు జీలుగు విత్తనాలను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగ్ ధర రూ.11,116 అని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంఘం సీఈవో టి.జ్ఞానదాస్, సిబ్బంది ఎండీ తాజుద్దీన్, జీ.రాఘవులు, ఎస్.శివకుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, శివసైదులు, గాండ్ల సురేష్, బాబ్‌జానీ, దొబ్బలవెంకటప్పయ్య, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన సెంట్రల్ జీవో వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఎ.మంగీలాల్, ప్రసాద్, సామేలు, వెంకటాచారి, నాగేశ్వరరావు, మహర్షి, రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### -పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :

ఈ నెల 22న మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 2 గంటలకు పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, ఇంచార్జిల సమావేశం నిర్వహించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరవుతుతారని, సకాలంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో మలేరియా సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా సర్వే నిర్వహించారు. మండలంలోని రేగులగండి, సర్వాయిగుంపులో మలేరియా సర్వే నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్ననేపథ్యంలో మురికి కాలువల్లో, కంటేనర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తొలుత షుగర్, బీపి వంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది ఉమేష్, లక్ష్మీ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును గెలిపించాలి

### -మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



ఈ నెల 27న జరగనున్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు కోరారు. ఆయన మంగళవారం ఉదయం మణుగూరు మండల కేంద్రంలోని కూనవరం గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓట్లు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మడి వీరన్నబాబు, బర్ల సురేష్, వెంకన్న, సూరయ్య, రామారావు, హాటియా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి

### -డీవైసీఎంవోకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టీపా స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆసుపత్రి ఇంచార్జి డీవైసీఎంవో డాక్టర్ శేషగిరిరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఇంచార్జి నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, కొత్తగట్టు రామాచారి, మునిగెల నాగేశ్వరరావు, బంగారి పవన్‌కుమార్, గుగులోత్ రమేష్, ఇజ్రాయిల్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ వర్ధంతి

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు..అనేక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన మేధావి,రాజకీయ వేత్త రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు.

## గాలి..వాన బీభత్సం..

### విరిగిన చెట్లు,విద్యుత్ స్థంభాలు, అంధాకారంలో పలు గ్రామాలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వీచిన బలమైనగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీవర్షం గ్రామాల్లో విధ్వంసం సృష్టించింది గాలి దాటికి పలు ఇంటి రేకుల కప్పులు లేచిపోగా చిరుమళ్ల, ఘునాదపాలెం తదితర గ్రామలల్లో చెట్లు విరిగిపడి సుమారు 5 విద్యుత్ స్థంభాలు విరిగి నేలరాలినవి.దీంతో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది..విద్యుత్ లేకపోవడంతో అంతా అయోమయంగా మారింది.

## మొండికుంటలో ఘనంగా రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి

అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.



భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిసభను మంగళ వారం మొండికు ంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహం కాంగ్రెస్ శ్రేణులు ఘన ంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత పూలదండలు వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ మొండికుంట గ్రామశాఖ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ పతాకావిష్కరణ చేశారు.అనంతరం వృద్దాశ్రమంలోని వృద్దులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్నతనంలోనే దేశప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని,1991మే21 తమిళనాడులోని పెరంబుదూరులో బహిరంగసభకు హాజరవుతుండగా మానవబాంబుకు బలయ్యారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అడుగు జాడలలో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీపీ కమటం నరేష్ పార్టీ సీనియర్ నాయకులు బట్టా సత్యనారాయణ ఒరుగంటి రమేష్ ముత్తినేని వాసు ఊసా అనిల్ కందిమళ్ళ రాంరెడ్డి మారోజు కృష్ణమాచారి చిట్యాల సత్యం కాంగ్రెస్ నాయకులు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

పినపాక, మే 21, ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతిని మండలంలో మంగళ వారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలా ధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలతో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించారని అన్నారు. అలాంటి మహానీయుని కలల సాకారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈనెల 27న జరిగే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని నిరుద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, యువజన నాయకులు కొరస ఆనంద్, గట్ల శ్రీనివాస రెడ్డి, పొనగంటి మల్లయ్య, గంగిరెడ్డి సంజీవ్ రెడ్డి, బోడ రమేష్, జక్కా వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, తాళ్లూరి కాంతారావు, కొండేరు పుల్లయ్య, స్వతంత్ర రెడ్డి, బోడ లక్ష్మణ్‌రావు, కొమరం రమేష్, రామ్మోహన్, మద్దెల సమ్మయ్య, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

పినపాక, మే 21, ప్రభాతవార్త

పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ ధికారులు రైతులకు తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ ఉండి ఆధార్‌కార్డుతో వచ్చినట్టయితే ఒక్కొక్క రైతుకు 30 కేజీల జీలుగు విత్తనాలు గల రెండు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్థానిక రైతులు తమ పాస్ పుస్తకాలు తీసుకొచ్చి జీలుగు విత్తనాలు తీసుకెళ్లాలని వారు కోరారు. ఒక్కో రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు పలువురు రైతులకు జీలుగు విత్తనాలు అందజేశారు. వ్యవసాయధికారులు, సహకారం సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌లు, ప్రొక్లైనర్‌లు సీజ్



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గోదావరి వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్‌లు, 2 ప్రొక్లైనర్‌లను దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు మంగళవారం దాడి చేసి సీజ్ చేశారు. దుమ్ముగూడెం గోదావరి నది వద్ద యంత్రాలతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో దుమ్ముగూడెం గిర్దావర్ ఆదినారాయణ, తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్‌లను ప్రొక్లైనర్‌లను సీజ్ చేశారు. గోదావరిలో ఇసుకను తరలించేందుకు వారి వద్ద ఎటువంటి అనుమతులు లేవని ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు విలేకర్లకు తెలిపారు. పట్టుకున్న వాహనాలను దుమ్ముగూడెం రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

## ద్విచక్రవాహనాల చోరీలో ముగ్గురు అరెస్టు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం, ఆంధ్రలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామం వద్ద ఎస్సై పి.గణేష్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్ళపై అనుమానస్పదంగా తారస పడగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద ఉన్నవి దొంగతనం చేసిన వాహనాలు అని పోలీసులకు తెలిపారని, అంతకు ముందు కూడా మూడు ద్విచక్రవాహనాలను దొంగలించి దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో అమ్మినట్లుగా నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అరెస్టు వారిలో భద్రాచలం అశోక్‌నగర్‌కు చెందిన మల్లా రవీందర్, బూర్గంపహాడ్ గొమ్ముూరుకు చెందిన బూరం అనిల్‌కుమార్, భద్రాచలం అశోక్‌నగర్ కాలనీకు చెందిన తుల్లా శ్రీనివాసరావు దొంగలించిన ద్విచక్రవాహనాలను కొనుగోలు చేసిన దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యా సోమ్లాలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ మెట్టు రాకేష్ గత కొంతకాలంగా పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే ఫిజియోథెరఫీ చికిత్స పొందుతున్నాడు. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఆ సంఘం సభ్యుడైన రాకేష్‌ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ. 10వేలు నగదును బాధితుడికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లొడె సత్యనారాయణ, మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని ఆదరించండి

### కేటిఆర్ పర్యటన విజయంతం పట్ల హర్షం



*ఖమ్మం విద్యావిభాగం, మే 21, ప్రభాతవార్త:*

ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని ఎస్‌బిఐటి విద్యాంసంస్థల చైర్మన్, ఖమ్మం ఎన్నికల ఇంచార్జి ఆర్జేసి కృష్ణ కోరారు. కేటిఆర్ ఖమ్మం పర్యటన విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును రాకేష్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో బలపర్చాలని కోరారు. ఖమ్మం పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసిందని ఇదే ఒరవడి కొనసాగించి పార్టీ విజయం కోసం కృషి చేయాలని ఆర్జేసి కృష్ణ కోరారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి : ఐతగోని




*ఖమ్మం, మే21, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో గత పదేళ్లుగా పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయపార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయని విమర్శించారు. గత పదహారేళ్లు జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పనిచేస్తున్నానన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో 20వనెంబర్‌కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను గెలిస్తే పరిశ్రమల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తానని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కృషి చేస్తానని,ప్రభుత్వ ఉద్యోగులందరికి పాత పింఛన్ విధానం,జీవో నెంబర్ 46 రద్దుకు కృషి చేస్తానని, అర్హులైన జర్నలిస్టుల అందరికి ఇంటి నిర్మాణం, 50లక్షల ప్రమాద బీమా, నెలసరి జీతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు, పట్టభద్రులైన నిరుద్యోగులకు కనీస భృతి 10వేల రూపాయలు ప్రతినెల వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాకేష్, జయంత్, ఉమేష్, సాయి శివ, డాక్టర్ విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి



*కార్పొరేషన్, మే 21, ప్రభాతవార్త:*

నగరంలో 14వ డివిజన్, 15వ డివిజన్ కొత్తగూడెం రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఆత్మశాంతి చేకూరాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, పొదిల ఆదినారాయణ, జంగాల నాగేశ్వరరావు, పిల్లికళ శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, పల్లిబోయిన పుల్లారావు, పగడాల అంజయ్య, కర్రీ ముత్తయ్య, పగడాల సత్యనారా యణ, ఎస్‌కె.ఖాదర్, కర్రీ చిన్న యేసు, కర్రీ నాగరాజు, సంగిశెట్టి శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి నరసింహారావు, పగడాల హరికృష్ణ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త21:*

దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగ కాంగ్రెస్ నాయకులు అయన చిత్రపటానికిపూలమాల వేసి నివాళిలర్పించారు.దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ఇందిరా,రాజీవ్‌గాంధీల త్యాగాలు దేశ ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నారు.గాంధీకుటుంబం ఎప్పటికి దేశం కోసమే పనిచేస్తుందన్నారు.ఇందిరా,రాజీవ్ గాంధీల మార్గంలోనే సోనియాగాంధీ,రాహుల్,ప్రియాంకగాంధీలు పనిచేస్తున్నరన్నారు.ఈ కార్యమ్రంలో కాంగ్రెస్‌నాయకులు చీమల వెంకటేశ్వర్లు, దళ్‌సింగ్, నాలమీరా,బుచ్చయ్య,సలీం,వీరన్న,స్వామి,మంగీలాల్,వీరబోయిన కుమార్,పర్స భద్రం, తదితరులు పాల్గొన్నారు

## జేకే సింగరేణి గ్రౌండును పరిశీలించిన జీఎం



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త21:*

ఇల్లందు ఏరియా పరిధిలోని జేకే సింగరేణి గ్రౌండ్‌ను ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళవారం పరిశీలించారు.గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినవాకింగ్ ట్రాక్,హెడ్‌లైట్స్,గ్రౌండు వచ్చే వారు వారి వాహనాలను నిలిపేందుకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు.అనంరం మాట్లాడుతూ,పెండిగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అయన వెంట అధికారఅలు మోహన్‌రావు, రవికుమార్, హరినారాయణ తదితరులు ఉన్నారు.

## జైల్ నుంచి విడుదలైన ఎన్డీ రాష్ట్ర నాయకుడు అశోక్



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త21:*

గత మూడు నెలలకు పైగా జైలులో ఉన్న ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి కుర్సం వజ్జయ్య,ఆలియాస్ ఆశోక్ మంగళవారం బెయిల్ పై విడుదలైనట్లు పార్టీ నాయకులుఆశోక్ తరుపున నాయ్యవాదులు,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆరెల్లి కృష్ణ తెలిపారు.40 ఏళ్ళుగా ప్రజాపక్షాన పోరాటం చేసి ఆడవిలో పుట్టి అడవిలో పెరిగిన ఆశోక్ సేవలు నేటికి ప్రజలకు అవసరమన్నారు.జైలు నుంచి బయటికి వచ్చిన అయన తిరిగి ప్రజా పోరాటాలో కొనసాగుతాడన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

*అశ్వారావుపేట రూరల్, మే 21 ప్రభాతవార్త:*

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని స్థానిక ఎస్ఐ కె శ్రీను పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సైబర్‌క్రైం రూపొందించిన సైబర్ పరిశుభ్రత పేరిట చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. స్ట్రాంగ్ మరియు పొడవైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి, వాటిని తరచూ మార్చండి, మీ సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత పాటించాలని, ఉపయోగంలో లేని కంప్యూటర్‌లు, ఫోన్‌లను లాక్ చేయాలని, అపరిచితులు పంపిన లింక్‌లు ఓపెన్ చేయవద్దని, అపరిచితులకు ఓటిపిలు చెప్పవద్దని, వాట్సప్ డిపిలతో డబ్బులు అడిగితే పంపవద్దని, ఓపెన్ పబ్లిక్ వైఫై నెట్‌వర్క్‌ను ఉపయోగించవద్దని, ప్లిక్ ప్రదేశాలలో యుఎస్‌బి పోర్ట్‌లతో చార్జింగ్‌లు పెట్టవద్దని, పార్ట్‌టైమ్ జాబ్‌లు, వర్క్ ఫ్రం హోమ్‌ల పేరిట వచ్చే కాల్స్ నమ్మవద్దని వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, మే 21 ప్రభాతవార్త:*

నేడు అనగా బుధవారం మండల పరిధిలోని నారంవారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. నారంవారిగూడెం సబ్ స్టేషన్‌లో ఉన్న 5ఎంవిఎ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 8ఎంవిఓ పవర్ ట్రాన్స్ ఫార్మర్ అమర్చుతున్నందున ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకూ సబ్ స్టేషన్‌ప రిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించాలని అన్నారు.

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి: డీఎస్పీ



*జూలూరుపాడు, మే 21 - ప్రభాతవార్త:*

మండలంలోని విత్తన దుకాణాల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన పురుగుమందుల దుకాణదారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విత్తనాలను ఎంఆర్‌పీ ధరలకు అమ్మాలని, ఎక్కువ ధరలకు అమ్మినా, నకిలీ విత్తనాలను అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్‌రాజు, ఎరువులు పురుగుమందుల విత్తన దుకాణ దారులు పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్ల అరెస్టు



*కొత్తగూడెం క్రైం, మే 21 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని వన్నందాస్‌గడ్డలో ఒక ఇంటి పరిసర ప్రాంతాల్లో కోడిపందాఉలు అడుతున్నారు అనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ ప్రదేశాన్ని చేరుకొని కోడి పందెం ఆడుతున్న మూడు మోహన్, బానోత్ మోహన్, కల్లూరి కల్యాణ్, భూక్యా మహేష్, ఉబ్బనపల్లి లింగస్వామిలను అదుపులోకి తీసుకున్నారు. రెండు పందెం కోళ్లను వారి వద్ద నుంచి రూ.5 వేలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తామని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

చిట్యాల రూరల్, ప్రభాతవార్త: క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ అన్నారు. ని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత హాకి వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మంగళవారం ఆయన పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి



*దమ్మపేట, మే 21 ప్రభాతవార్త:*

దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రం దమ్మపేట ప్రధాన సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఎసీస కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ యొక్క సేవలు భారతదేశ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని, దేశ ప్రజలందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలి




*అశ్వారావుపేట రూరల్, మే 21 ప్రభాతవార్త:*

పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర నాయకులు కొకె క్రరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ పామాయిల్ సాగుకు ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో టన్ను గెలలకు రూ.20వేలు ఇవ్వాలని, రైతులకు నాణ్యమైన పామాయిల్ మొక్కలు ఇవ్వాలని, ఏళ్ళ తరబడి బకాయి పడ్డ రాయతీలను వెంటనే చెల్లించాలని, డ్రిప్ రాయితీలు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శనరావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణదారులతో సిఐ సమావేశం



*అశ్వారావుపేట రూరల్, మే 21 ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణ దారులతో స్థానిక సిఐ జితేందర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో రైతులకు అమే మ్రటటువంటి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ దారులు వ్యవహరించాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీను, మండలంలోని ఎరువుల దుకాణ దారులు పాల్గొన్నారు.

## తీర్మాన్ మల్లన్న పర్యటన విజయవంతం చేయాలి

*దమ్మపేట, మే 21 ప్రభాతవార్త:*

ఈనెల 27న అశ్వారావుపేట నియోజకవర్గంలో జరుగు తీన్మార్ మల్లన్న పర్యటనను విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి తీర్మాన్ మల్లన్న పోటీ చేస్తున్నారు. ఈక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి మంగళవారం



నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న పర్యటనను జయప్రదం చేసి ఆయన విజయానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నేడు ఉచిత కంటి వైద్య పరీక్షలు

*దమ్మపేట,ఏజెన్సీ,మే,21,ప్రభాతవార్త ;*

నేడు శరత్ మాక్స్ విజన్ ఖమ్మం వారి అధ్వర్యంలో మల్కారం రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడును.కావున కంటి సంబధిత సమస్యలతో భాదపడే వారు కంటి వైద్య శిభిరానికి వచ్చి పరీక్షలు చేయించురొగలరు.మండల ప్రజలు ఈ అవకాశన్ని వినియోగించుకొగలరని శరత్ మాక్స్ విజన్ వారు ప్రకటన ద్వారా తెలియచేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

*దమ్మపేట,ఏజెన్సీ,మే,21,ప్రభాతవార్త ;*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ ఓట్ల మెజారీటితో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు కొంద్రముచ్చు నాగరాజు అన్నారు.నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి అత్యధికా ఓట్లు సాధించేలా కృషి చేయలన్నారు.ప్రశ్నించే గోంతుక చట్టసభల్లో ఉంటే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని చదువుకున్న విద్యవంతులు,నిరుద్యోగులు,ఉద్యోగులు అందరు ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారీటితో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల్లో టిడిపి సత్తా చాటుతాం



*దమ్మపేట రూరల్ ,మే 21 ప్రభాతవార్త :*

స్థానిక మండల పరిదిలోని ముష్టిబండ గ్రామ పంచాయితీలో తెలుగుదేశం తరపున స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి తమ సత్తా నిరూపిస్తామని మండల తేదేపా అధ్యక్షుడు ఎండి వలీపాషా ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో సీనియర్ దేశం నాయకులు గడ్డిపాటి సత్యం నివాసంలో ఏర్పాటు చేసిన దేశం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముష్టిబండలో దేశం పార్టీనుండి ఎవరూ కాంగ్రెస్ పార్టీలోకి చేరలేదని, గతంలోనే వాళ్ళు కాంగ్రెస్ జెండా మోశారని, సోమవారం జరిగిన చేర్పులలో దేశం పార్టీకి చెందిన వారెవ్వరూ లేరన్నారు. ముష్టిబండలో ఉన్న దేశం నాయకులతో కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ దేశం పార్టీ భాద్యులు కట్రం స్వామి దొర, ముష్టిబండ గ్రామ అధ్యక్షుడు కూకలకుంట కోనయ్య,కూకలకుంట సురేష్, ఆంజనేయులు, గాంధీ పాల్గొన్నారు.

# ఇదేం రహదారి మాగోడు పట్టించుకోరా

## సంవత్సరం దాటిన పూర్తి గాని రోడ్డు-మోకాళ్ళ రామయ్య గుంపు ఆదివాసీల గోస





కారేపల్లి, మే 21,, ప్రభాతవార్త :

మా గ్రామానికి బీటీ రోడ్ వేస్తున్నారంటే ఎంతో సంబర పడ్డాం మట్టి రహదారుల కారణంగా దుమ్ము ధూళి గాలి కాలుష్యం తో అనేక అగచాట్లు పడ్డ మాకు నేడు అసంపూర్తి రహదారి కారణంగా సంవత్సరం నుండి వాహనాల దుమ్ము ధూళి కాలుష్యంతో తట్టుకోలేకపోతున్నాం వైరా ఎమ్మెల్యే రహదారి సమస్యను పరిష్కరిస్తారని మా నిరీక్షణ దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పదవ వార్డు మోకాళ్ళ రామయ్య గుంపులో 40 ఆదివాసి కుటుంబాలు నివసిస్తున్నారు మారు వందకు పైగా ఓటర్లు కలిగి ఉన్న ఈ గ్రామం నుండి రెండు కిలోమీటర్ల వరకు సంవత్సరం క్రితం బి టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు దీని కనుగుణంగా మెటల్ రోడ్డు పూర్తి చేశారు అయితే సంబంధిత కాంట్రాక్టర్ ఐటీడీఏ ఏఈ నిర్లక్ష్యం కారణంగా అర్ధాంతరంగానే పనులు ఆగిపోయాయి దీంతో ఈ రహదారి గుండా నడిచే వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళితో పాటు కంకర లేచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలుమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మా గోడును విన్న వించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలుపుతూ మంగళవారం ఆదివాసి కుటుంబాలు తమ నిరసనను తెలియజేస్తూ తమ ఆవేదనను తెలిపారు త్వరలో ఈ రహదారి పూర్తి చేయకపోతే అందరం కాలిబాటన ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి తమ నిరసనను తెలుపుతామని పూనం శివరాం ఎట్టి భద్రమ్మ కురసా నాగమణి పాయం యశోద అనంతమ్మ సరస్వతి ఎర్రయ్య మనోజ్ బుర్ర వెంకటేశ్వర్లు తెలిపారు ఈ విషయమై ఐ టి డి ఐ ఏ ఈ వివరాల కోసం ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# సైబర్ నేరాల నియంత్రణకు 1930కు కాల్ చేయండి

## బ్యాంకు ఎకౌంటు వ్యక్తిగత వివరాలు ఇవ్వద్దు -కారేపల్లి ఎస్సై రాజారాం



కారేపలి, మే 21, ప్రభాతవార్త :

సైజర్ నేరం జరిగిందా వెంటనే 1930 కు కాల్ చేయండి ఈ కాల్ సెంటర్ 24 బై 7 అందుబాటులో ఉంటుందని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం 1930 సైబర్ నేరాల కాల్‌పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రతినిత్యం రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సైబర్నేరాలు జరుగుతున్నాయి. బాధితులు సైబరైమ్ కాల్సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఇంటర్నెట్ లో వచ్చే లింక్ లను క్లిక్ చేయవద్దని, పరిచయం లేని వారికి వ్యక్తిగత వివరాలు తెలుపవద్దని పోర్న్ సైట్‌లు చూడడం ప్రమాదకరమని తెలిపారు. ఏ బ్యాంకు నుండి కూడ ఎటీఎమ్, పిన్ నంబర్ లు చెప్పమని ఫోన్ చేయరని కాబట్టి బ్యాంకు ఖాతా వివరాలు ,ఒటిపి నంబర్ ఎవరికి చెప్పవద్దని అన్నారు విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్ లో ఇంటర్నెట్ తో గడపడంల వలన అనేక సమస్యలు వస్తాయని చెప్పారు లోన్ యాప్ ల నిర్వహకులు పెట్టే వేధింపులకు తట్టుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. సైబర్ మోసాల వలన డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 కు ఫోన్ చేసి వివరాలు చెబితే పోగొట్టుకున్న సొమ్ము రికవరీ అయ్యే అవకాశం వుందని అన్నారు. నేరం జరిగిన తక్షణమే ఫోన్ చేస్తే సంబంధిత ఖాతాలకు ఫ్రీజింగ్ చేయడం జరుగుతుందన్నారు ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ తోటలను పరిశీలించిన ఆయిల్ ఫెడ్ మేనేజర్



కారేపల్లి, మే 21,, ప్రభాతవార్త :

ప్రతినిధి సింగరేణి మండలంలో రైతులు సాగుచేసిన పామ్ ఆయిల్ రైతుల తోటలను ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ భారతి, మంగళవారం పరిశీలించారు ఇటీవల కాలంలో సింగరేణిలో మండలంలోని రైతులు పామ్ ఆయిల్ తోటలను రైతులు చాలామంది సాగు చేశాను మండలంలో వివిధ ప్రాంతాల్లో సుమారుగా 100 ఎకరాలలో ఈ పామాయిల్ మొక్కలను నాటినట్లు తెలిపారు పామాయిల్ మొక్కలను చేలో నాటిన తర్వాత ఎలా పెంచాలి వాటి సస్యరక్షణ ఈ విధంగా ఉండాలని సూచనలు సలహాలు రైతులకు తెలియజేశారు. పామాయిల్ మొక్కలు నాటిన రైతులకు చరాబోవు భవిష్యత్తు కాలంలో మన భారతదే శంలో పామాయిల్ దిగుమతులను తగ్గించుకు నేందుకు మన రైతులు తమ సొంత భూముల్లో పామాయిల్ సాగును చేయటంలో ముందుండాలని అన్నారు ప్రభుత్వం భవిష్యత్తు తరాలకు పామాయిల్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రైతులకు అందించాలని ఉద్దేశంతో భారత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుందని తెలిపారు మన జిల్లాలో పామా యిల్ ఫ్యాక్టరీని నెలకొల్పటం ద్వారా రెండు మూడు జిల్లాలకి రామణా సౌకర్యానికి దగ్గర్లో ఉంటుందని ఆమె రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామ్ ఆయిల్ రైతులు ఆళ్ల సత్యనారాయణ పాలిక కోటయ్య యాకూబ్ పాషా వడ్డే లక్ష్మణరావు, కోటయ్య, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి మాజీ సింగరేణి మండలం ఎంపీటీసీ ధారావత్ పాండే నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు అండగా ఉంటా



వైరా, మే21,ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అయ్యప్ప గార్డెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గెలిపిస్తే నిరుద్యోగుల ఆశయాలు నెరవేరుస్తారని, తద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని అన్నారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఎంపిఅభ్యర్థిరఘురాంరెడ్డి మాట్లాడు తూ మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి అసమర్థత వలనే ఉప ఎన్నిక వచ్చిందని, ఎమ్మెల్సీ అయి గ్రాడ్యుయేట్లను నిరుద్యోగులను మోసం చేశారని,తీన్మార్ మల్లన్న అత్యధిక మెజారి టీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గా ల ప్రజలను ఆదుకోవడంలో ఆదరించేది కాంగ్రేస్ ప్రభుత్వమేనని తెలియజేశారు. ఈ సమావేశంలో శీలంవెంకటనర్సి రెడ్డి, బొర్రా రాజశేఖర్, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, పమ్మి అశోక్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పాత కమలాపురంలో సిసి రహదారి



కారేపల్లి, మే 21, ప్రభాతవార్త :

సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామంలో 8 లక్షల రూపాయల వ్యయంతో డి ఎం ఎఫ్ టి నిధులతో మంగళవారం సిసి రహదారి పనులు ప్రారంభించారు పాత కమలాపురం గ్రామపంచాయతీలోని ధరావత్ పాండ్యా నాయక్ ఇంటి నుండి బానోత్ రాంబాబు ఇంటి వరకు డిఎంఎఫ్టి నిధుల నుండి 3 లక్షల రూపాయలు సిసి రోడ్ వేశారు అదేవిధంగా కాటినే రామారావు ఇంటి నుండి నూకారపు లక్ష్మయ్య ఇంటి వరకు 5 లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణము చేపట్టినారు పాత కమలాపురం మాజీ సర్పంచ్ బానోత్ పద్మ మంగ్యా నాయక్ పర్యవేక్షణ లో ఈ పనులు నిర్వహిస్తున్నారు.

## పోలంపల్లి పెద్ద చెరువును పట్టించుకోని ఇరిగేషన్ శాఖ

### తూము రిపేరుతో వృధాగా పోతున్న వరద నీరు ఆందోళన చెందుతున్న రైతులు





కారేపల్లి, మే 21, ప్రభాతవార్త :

వేసవి తీవ్రత అధికంగా ఉన్న క్రమంలో పశువులకు సైతం త్రాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో అకాల వర్షంతో భారీ వరద చెరువు కు చేరుకున్న చెరువు తూము మరమ్మతులకు గురికావడంతో వృధాగా వరద నీరు పోతున్న తీరు ఇదే వేసవి సీజన్ లో కుంటలు చెరువులు ఏవైనా మరమ్మత్తులు ఉంటే పరిశీలించి వాటిని పూర్తి చేయాల్సి ఉన్న ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతులు పడుతున్న వేద ఇది వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పోలంపల్లి పెద్ద చెరువు ఆయకట్టు కింద సుమారు 60 ఎకరాల్లో రైతులు మాగాని పంటగా వారిని సాగు చేస్తున్నారు ఈ చెరువు ద్వారానే పొలాలకు సాగునీరు చేరుతుంది గత సంవత్సరం ఈ చెరువు తూముకు అమర్యిన ఇనుప తలుపు తుక్కుబట్టి నీరు లీకేజ్ అవుతుంది ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తూము పూర్తిగా పాడైపోవడంతో చెరువుకు వచ్చిన వరద నీరు బయటకు వెళ్ళిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు తూము మరమ్మత్తులు వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



వైరా, మే21,ప్రభాతవార్త:

వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్‌సప్లై కమీషనర్ సురేంద్రమోహన్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్, సివిల్‌సప్లై డిఎం శ్రీలత పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి మద్దతు ధరలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు సన్నరకం వరి ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చందన్‌కుమార్, పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు






కల్లూరు, మే 21, ప్రభాతవార్త

భారతరత్న, భారత దేశ మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధి 33వ వర్ధంతి వేడుకలను పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఎదుట గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, లింగనబోయిన పుల్లారావు, మేకల సాంబశివరావు, లక్కినేని రమేష్, ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, నల్లగట్ల కిషోర్, భూక్యా శివకుమార్ నాయక్, ఎంపిటిసి సభ్యులు గోపిరెడ్డి, మట్టా రామకృష్ణ, తిప్పారెడ్డి, రామ నరసింహారావు, వెంకటేశ్వరరావు, బాజి, చిరంజీవి, దంతాల రవికుమార్, మేకల సురేష్, తురాబలి, దేవవరపు అభిలాష్, పెద్దబోయిన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, పసుపులేటి శ్రీనివాసరావు, ఆర్‌ఎంపి భాస్కర్, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, దేవబత్తిని కృష్ణకుమారి, షేక్ జమాల్ షరీఫ్, పంతులు, ముత్తయ్య, కరుణాకర్, ఆళ్ళకుంట నరసింహారావు, యం. శ్రీనివాసరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, రాచబంటి శ్రీనివాసరావు, జక్కు కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన రాయల

తల్లాడ, మే 21, ప్రభాతవార్త



తల్లాడకి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రాయల రాము మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మంలో ఆయన నివాసమైన శ్రీసిటిలో కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంత మెజార్టి వస్తుందని ఈ సందర్భంగా తుమ్మల రామును అడిగారు. అలాగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు.

## తల్లాడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



తల్లాడ, మే 21, ప్రభాతవార్త

దివంగత భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి 33వ వర్ధంతి వేడుకలను మంగళవారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్‌గాంధి దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్, రాయల రాము, బొడ్డు వెంకటేశ్వరరావు, రామలక్ష్మణ్, కేతేపల్లి భాస్కరరావు, మూకర ప్రసాద్, గోగినేని తిరుమలరావు, ఐనాల, అక్కల హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న విద్యార్థినికి సహాయం

పెనుబల్లి, మే 21, ప్రభాతవార్త



మండల పరిధిలోని రామచంద్రారావు బంజర గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన అనంతోజు సౌమ్య బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్సకు దాదాపు రూ. 6 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో స్పందించిన పెనుబల్లి మండల ఉపాధ్యాయులు రూ. 37 వేల నగదును మంగళవారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివి. రామారావు, వనమా నాగేశ్వరరావు, రవికుమార్, నాళ్ళ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌ఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకోండి



సత్తుపల్లి, మే 21, ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు, ఓపెన్ కాస్ట్ గని, కిస్టారం ఓపెన్‌కాస్ట్ గని, కోల్‌అండ్‌ప్లాంట్ (సిహెచ్‌పి)లపై పనిచేస్తున్న కార్మికులకు 2022 సంవత్సరంలో అసంపూర్తిగా ఉన్న క్వాటర్స్‌ను కేటాయించడం జరిగింది. క్వాటర్స్ నిర్మాణం పూర్తయ్యే వరకు హెచ్‌ఆర్‌ఏ చెల్లించారు. కానీ క్వాటర్స్‌కు ఎలాంట్‌మెంట్ చేసినప్పటి నుండి ఇచ్చిన హెచ్‌ఆర్‌ఏను రికవరి చేయుంచుట కొరకు యజామాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అట్టి ఉత్తర్వులను సంస్థ ఉపసంహరించుకోవాలని ఏఐటియుసి ఆద్వర్యంలో సత్తుపల్లి జెవిఆర్ ఓసి ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌కు పిట్ కార్యదర్శి నర్సింహారావు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు దార బీమయ్య, సుముద్రాల సుధాకర్, వెంకటేశ్వర్లు, బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, మహేష్, ఉపేంద్రచారి, కె.వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, గురుస్వామి, రాకేష్, రవికుమార్, భాస్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన లారీ టిప్పర్ అసోసియేషన్ సభ్యులు



సత్తుపల్లి, మే 21, ప్రభాతవార్త:

సత్తుపల్లి కిష్టారం ఓసిలలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును 40శాతం తగ్గకుండా బొగ్గు రవాణా సౌకర్యం కల్పించాలని గత వారం రోజులుగా సత్తుపల్లిలో ఆందోళన చేస్తున్న లారీ యూనియన్,టిప్పర్ అసోసియేషన్ సభ్యులు తమ డిమాండ్లను పరిష్కరించాలని హైద్రాబాద్‌లోని సింగరేణి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేందర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. జిఎంను కలిసిన వారిలో లారీ యూనియన్ సభ్యులు రమేష్‌రెడ్డి, సూరిబాబు, కోట మోహన్‌రావు, కొంపెల్లి భూనిర్వాసితులు ఖలీల్, బాజి, ఇతరులు ఉన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## భౌతికశాస్త్ర విభాగంలో నార్సింగ్ శ్రీనివాసరావుకు డాక్టరేట్

పెనుబల్లి, మే 21, ప్రభాతవార్త



మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన నార్సింగ్ శ్రీనివాస రావుకు కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో డాక్టరేట్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహాచారి ప్రకటించారు. "ఏ స్టడీ ఆన్ ఫిజికల్ అండ్ కెమికల్ ప్రాపర్టీస్ ఆఫ్ సమ్ ఇరాడియేటెడ్ బయోపాలిమర్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని డాక్టర్ ఎస్. కాళహస్తి పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తి చేశారు. ముత్తగూడెం గ్రామం నుంచి తన కుమార్తె శ్రీనవ్య కూడా డాక్టర్ (ఎంబిబిఎస్) పూర్తి చేసిన మొదటి వ్యక్తి. ఈయన ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎస్‌ఆర్‌అండ్‌బి జిఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు అభినందించారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కల్లూరు, మే 21, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కాకతీయ పంచదార పరిశ్రమలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోతవాలు 25వ తేదీ వరరకు ప్రతి రోజుకో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రఘునాథబాబు తెలిపారు. సుప్రభాత సేవ, ఆరాధన, సేవా కాలం, తీర్ధ ప్రసాద గోష్టి, 22న అగ్ని ప్రతిష్ఠాపన, 23న చక్ర మండారాధన, 24న గరుడ వాహనంపై ఊరేగింపు, 25న ప్రత్యేక పూజలతో ముగింపు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు, ఆలయ కమిటి తెలిపారు. కావున ఈయొక్క ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొని దేవుని యొక్క ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కల్లూరు, మే 21, ప్రభాతవార్త

కల్లూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రఘునాథబంజర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఖమ్మంపాటి లక్ష్మణరావు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆయన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే మట్టా రాగమయి సమక్షంలో చేరారు. అలాగే బొడ్డు పుల్లయ్య గృహంలో వివాహ కార్యక్రమం, నూతన దుకాణ ప్రారంభోత్సవం, అనుశ్రీ పుట్టినరోజు కార్యక్రమంతో పాటు పలు శుభ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని పలకరింపులు, ఆశీర్వాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు అమోఘం

చిట్యాల రూరల్, మే21, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు అమోఘమని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్‌గాంధీ వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టిన ప్రధాని రాజీవ్‌గాంధీ అని దేశం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఎంతో సేవచేశారని కొనియాడారు. యువత రాజీవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్‌లు

## -వృధాగా రూ.72 లక్షల నిధులు -మందు బాబులకు అడ్డాగా మారిన సెగ్రిగేషన్ షెడ్‌లు

**నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్త:** గ్రామాలలో పారిశుధ్య పనులలో భాగంగా ప్రభుత్వం లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌లు నిరుపయోగంగా మారాయి. గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ట్రాక్టర్‌ల ద్వారా సేకరించిన తడి,పొడి చెత్త నుంచి గ్రామ శివారులలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లకు పంపి సేంద్రియ ఎరువు తయారు చేసి గ్రామాలలోని ప్రకృతి వనాలకు పంపేందుకు చేపట్టిన కార్యక్రమం కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోయింది.

నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇజిఎస్ నిధులు దాదాపు రూ.72లక్షల వ్యయంతో గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌లు నిరుపయోగంగా మారాయి. ఒక్కో గ్రామ పంచాయతీలో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణంకు గాను రూ.2.5లక్షలు, పెద్దవి లేదా మేజర్ గ్రామ పంచాయతీలు అయితే రూ.3.20లక్షలు వ్యయంతో సెగ్రిగేషన్ షెడ్‌లు నిర్మించారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు కావలసిన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. అందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, చెత్త తొలగింపు, తదితర పనులు చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు చెత్త సేకరించేందుకు ట్రాక్టర్ సమకూర్చడంతో పాటు గ్రామ



పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు గ్రామం లోని వార్డుల్లో తిరిగి తడి,పొడి చెత్తను సేకరించి గ్రామ శివారులలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లో వేసే విధంగా కార్యక్రమం రూపొందించారు. వీటి ద్వారా సేంద్రీయ ఎరువును తయారు చేసి

గ్రామాలను ప్రకృతి వనాలుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కానీ గ్రామాల శివారుల్లోమ నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ల ఆలక్షాన్ని నెరవేర్చే పరిస్థితిలో లేవు. అసలు ఆయా గ్రామాల లోని సెగ్రిగేషన్ షెడ్‌లలో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్న దాఖలాలు మచ్చుకైనా కన్పించడం లేదు. కొన్ని గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్‌లు పోకిరిరాయళ్ళకు, మందు బాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. అయినా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సెగ్రిగేసన్ షెడ్‌ల వైపు కన్నెత్తేయినా చూడట ం లేదని ఆరోపణలు విన్పిస్తోన్నాయి.

**-సెగ్రిగేషన్ షెడ్‌ల నిర్వహణ గ్రామ పంచాయతీలదే**

**-ఎంపిడివో ఎం.యర్రయ్య వెల్లడి**



గ్రామ పంచాయతీల పరిధిలో ఇసిఎస్ నిధులతో ప్రభుత్వం నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌ల నిర్వహణ గ్రామ పంచాయతీలదేనని నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య వెల్లడించారు. సెగ్రిగేడ్‌షెడ్‌లలో సేంద్రియ ఎరువు తయారు చేయించాల్సి న భాద్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులదేనని ఆయన చెప్పారు. గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్త సేకరించి సేంద్రియ ఎరువు తయారును గ్రామ పంచాయతీ సిబ్బందితో చేయించే విధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:** కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి భవన్ ( కాంగ్రెస్ పార్టీ ఆఫీస్) లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ,వర్ధంతి కార్యక్రమం ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల కమిటీ ప్రతినిధులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగాన్ని ప్రపంచ దేశాలలో ముందంజలో నడిపారని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి చైతన్య పరిచారని, కేంద్రం నుండి నేరుగా గ్రామ పంచాయతీలకు జేఆర్‌వై నిధులను ప్రవేశపెట్టి పల్లెలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారని అన్నారు. దేశ పరిపాలనలో వారి ప్రాణాలు





అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నలమోతు లక్ష్మయ్య, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు,బానోతు నరసింహనాయక్, అజ్మీర రాందాస్ నాయక్, నాయకులు ఇట్టా శ్రీనివాస్, కొర్ర రాములు, బానోతు బాబు నాయక్, అజ్మీర లక్ష్మణ్ నాయక్, ముక్తి సాంబశివరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, మేకల మల్లికార్జున్, అంబటిపూడి భద్రయ్య, భూక్య సీతారాములు, ఎరుకల రమేష్, భూక్య బాలు నాయక్, కమటం వెంకటేశ్వర్లు,కోలా వెంకటేశ్వర్లు, డానియల్,తిరుపతయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ భావు సింగ్, దొడ్ల వేణు, గండు సాగర్, రాజేష్, దేవుళ్ళ నాగేశ్వరరావు, గోపి,సక్కుబాయి తదితరులు పాల్గొ న్నారు.

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే...

**లక్ష్మీదేవిపల్లి, మే 21 - ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరి ఆరోగ్యం వారివారి చేతుల్లోనే ఉంటుందని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బాలింతలు, గర్భిణీలు వైద్యాధికారులు సలహాలు, సూచనలు పాటించి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని పాల్వంచ ప్రాజెక్టు





సీడీపీవో రేవతి అన్నారు. పాల్వంచ ప్రాజెక్టు పరిధిలోని జగన్నాథపురం సెక్టార్ ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. టేక్ హోం రేషన్ అందించారు. అంగన్‌వాడీ పరిధిలో ఉన్న గర్భిణీలు,బాలింతలు ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ ఉపాధ్యాయుల ఆరోగ్య సూచనలు, సలహాలు పాటిసూనత ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని వర్షాకాలంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తలెత్తే రోగాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బర్లగూడెం లో ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడి వెంకటపతి రాజు



**కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులను ఏపిడి వెంకటపతి రాజు, ఎంపీడీవో జి.రవీందర్, ఈసి దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ డేవిడ్ రాజ్ మంగళవారం పరిశీలించారు. చెక్ డ్యామ్ లో నిర్వహిస్తున్న పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు చేశారు. పథకాన్ని మరింత పట్టిష్టంగా అమలు చేయాలని కోరారు. కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజేష్, స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రాజేష్ నాయక్, మేట్లు మోహన్,గాంధీ,రాజేష్, కూలీలు పాల్గొన్నారు.

## రైతుల పొలాలకు పంట కాలువలు



**కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రైతుల పొలాలకు పంట కాలువలను ఏర్పాటు చేస్తున్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం వ్యవసాయ సాగుకు అవసరమైన పంట కాలువల పనులు చురుకుగా సాగుతున్నాయి. అదే విధంగా



రామస్వామి గుట్ట చుట్టూ కందకాలు తీస్తున్నారు. ఆవముదాల చెరువులో, కంబాలకుంటలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. వేసవిలో సుమారు 535 మంది కూలీలు పనులు నిర్వహిస్తూ ఉపాధిని పొందుతున్నారు. అందుబాటులో లభిస్తున్న పనులలో పాల్గొని కూలీలు ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. అట్టి పనులను క్షేత్రస్థాయిలో డిఆర్‌డిఓ శిరీష, ఏపీడి వెంకటపతి రాజు, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ డేవిడ్ రాజు పరిశీలించి పనుల నిర్వహణ, కూలలీల హాజరు, మాస్లర్, పనులతో ప్రగతి, వేసవిలో కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవడం తదితర అంశాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, మేట్ రేగళ్ల నవీన్ లను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన, వలసల నియంత్రణ, కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పన కు ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవటం ఆనందదాయకమన్నారు. కాగా ఉపాధి కూలీలకు వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో మంచినీరు,వైద్యం,నీడ తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల,పంచాయతీ కార్యదర్శి రవికుమార్ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను నెలాఖరులోగా ముగించాలి

## జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్



కొత్తగూడెం కలెక్టరేట్, మే21 – ప్రభాతవార్త: ఈనెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలతో కలిసి ఆయన జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై, సహకార అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు జిల్లాలో 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటి ద్వారా 1.33 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించి నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1.24మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి వారి ఖాతాల్లో రూ.24కోట్లు జమ చేశామన్నారు. జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ మాట్లాడుతు ఈనెలాఖరులోగా మిగిలిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని, ఆకాల వర్షాలో ధాన్యం పాడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. ధాన్యంలో తేమశాతం ఉన్నప్పటికి కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం తరలింపుకు సంబంధించిన వివరాలను అధికారుల నుంచి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, సివిల్‌సప్లై అధికారి రుక్మిణి, వ్యవసాయ అధికారి బాబు రావు, ఆర్డీవో కిషన్‌రావు, తూనికలు కొలతల అధికారి మనోహర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, సహకారశాఖ అధికారి ఖుర్షిద్, సివిల్ సప్లై డీఎం త్రినాథ్‌బాబు, జీసీసీ డివిజనల్ మేనేజర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్**

సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీనియర్ ఐఏఎస్, జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపకరణాలతో ధాన్యాన్ని పరిశీలించి ఆయన ధాన్యంలో 20శాతం తేమ ఉన్నట్లు నమోదవడం గమనించారు. తేమ 17% వచ్చే వరకు ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. స్థానిక శ్రీదుర్గా పారాబాయిల్డ్ రైల్‌మిల్లును సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సీఎంఆర్ సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని వ్యకాస వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: ఉపాధి పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు వారీ కూలీ రూ.600లు ఇవ్వాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, అర్హులైన వారందరికి ఉపాధి జాబ్‌కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం సావిత్రి అధ్యక్షతన చంద్రరావు భవన్ నందు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు నిధుల కేటాయింపు తగ్గిస్తూ కోత విధిస్తోందని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని ఆయనడిమాండ్ చేశారు. మే నెల మండుటెండలో ఉపాధి కార్మికులు పనిచేస్తున్న సరైన వేతనాలు రావడం లేదని ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూడా రూ.600లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.12వేల పథకాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్ళి జాబ్ కార్డులు లేని కూలీలకు వెంటనే జాబ్‌కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు .ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, ఉపాధి కూలీలు కొర్సా రమణ, కోలా గంగా, ఆది, శ్రీనివాస్, పోసాలు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



## అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి
## ఉదయం మధ్యాహ్నం పరీక్షలు
## డిఐఈవో రవిబాబు

ఖమ్మం విద్యావిభాగం, మే 21, ప్రభాతవార్త: ఈనెల 24 నుంచి జూన్ 3వరకు జరగ నున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహిం చాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పి.రవిబాబు సూచించారు. మంగళ వారం నయాబజార్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 42 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఫస్ట్‌ఇయర్ 10352 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 4632 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాను న్నారని ఈ పరీక్షలు ఉదయం 9.00గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్‌కు ఎస్కార్ట్‌తో వెళ్లాలని పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లు ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష పేపర్లు, సిసికెమెరాల ముందే ఓపెన్ చేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి సెల్‌ఫోన్లు గాని, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకురావద్దని విద్యార్థులకు సూచించారు. హాల్ టికెట్లలో ఏదైనా సమస్య ఉంటే తగిన మార్గదర్శకం చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు హెచ్.వెం కటేశ్వరరావు, బి.వీరభద్రరావు, చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, కృష్ణార్జునరావు, ఇందుల రమేష్, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మహిళ నాయకురాలు కేతినేని లలిత తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ వైద్యంపై పెరిగిన భరోసా..

## పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు
## ప్రతిరోజు సుమారు 70 మందికి ఓపీ సేవలు
## టీ హబ్ ద్వారా పూర్తిస్థాయి వైద్యపరీక్షలు

కరకగూడెం,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పడ్డాయి.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుంది.నిరుపేదలకు పూర్తిస్థాయి వైద్యంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే రిపోర్ట్‌ను అందజేస్తున్నారు.టీ హబ్ పేరిట మెరుగైన వైద్య పరీక్షలు చేసి, 24 గంటల్లో పూర్తిస్థాయి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పేదలకు సత్వర వైద్యాన్ని అందిస్తుంది. దీంతో ప్రభుత్వ వైద్యంపై నిరుపేద ప్రజలకు భరోసా ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు.మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనంతారం,మోతె,భట్టుపల్లి,కరకగూడెం 4 ప్రాథమిక ఉప కేంద్రాలు ఉన్నాయి,ప్రాథమిక ఉప కేంద్రాల్లో ప్రథమచికిత్స వైద్యసేవలు మాత్రమే అందుబాటులో ఉండగా,తదుపరి మెరుగైన వైద్యం కోసం కరకగూ డెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి వైద్యం అందిస్తున్నారు. కరకగూడెం ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు సుమారు 70 మంది ఔట్ పేషంట్లు వైద్య సేవలు పొందుతున్నట్లు స్థానిక వైద్యాధికారి తెలిపారు. ప్రతి మంగళ,గురువారం రోజులలో గర్భిణులకు అంటీనెంటల్ చెకింగ్ నిర్వహించి పూర్తిస్థాయి వైద్యాన్ని అందిస్తున్నారు.దాంతో పాటు ప్రతి నెలా 9వ తేదీన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ పథకం కింద ప్రత్యేకకార్యక్రమం ద్వారా గర్భిణులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు..

**ప్రభుత్వాస్పత్రిలోనే మెరుగైన సేవలు..**

**డాక్టర్ కారం మధు,మండల వైద్యాధికారి కరకగూడెం**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 ప్రాథమిక ఉప కేంద్రాలు ఉన్నాయి.మా సిబ్బంది ఉప కేంద్రాలలో ఉంటూ అక్కడివారికి వైద్య సేవలందిస్తున్నారు. పీహెచ్‌సీకి ప్రతిరోజు సుమారు 70 మంది పేషంట్లు వస్తుంటారు.రోగులకు పూర్తి_స్థాయి వైద్య పరీక్షలు నిర్వహించేం దుకు తగిన యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ హబ్ ద్వారా శాంపిల్ జిల్లా కేంద్రానికి పంపి 24 గంటల్లోగా రిపోర్ట్‌ను అందజేస్తున్నాము. ప్రతి మంగళ,గురువారాల్లో ఏఎన్‌సీ ఏర్పాటు చేసి,గర్భిణులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నాం. ప్రభుత్వాసుపత్రిలో ఎంతో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## -భద్రాచలం సీఐ సంజీవరావు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :: రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం పట్టణ సీఐ వై.సంజీవరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. అమాయక గిరిజన రైతులే ధ్యేయంగా కొందరు ఫెర్టిలైజర్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలను అమ్ముతుండడంతో సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని, అటువంటి ఫెర్టిలైజర్స్ వ్యాపారులపై జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లైసెన్స్‌లు లేకుండా దుకాణాలు నడిపినా, రికార్డులను సరైన పద్ధతిలో మెయింటైన్ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులను మోసం చేయడానికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. రైతులు కూడా అనుమతులు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.